రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలి: డీఎస్పీ

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణంలో ఆదివారం ఏర్పాటు చేయనున్న రక్తదాన శిబిరాన్ని విజయంతం చేయాలని డీఎస్పీ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకుని పులివెందుల డివిజన్ పరిధిలో స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. డివిజన్ పరిధిలోని పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రతిఒక్కరు స్వచ్ఛందంగా రక్తదానం చేసి ఈ రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఆరోగ్యశ్రీతో పేదలకు కార్పొరేట్ వైద్యం-కౌన్సిలర్ తుంగా

104 కాల్‌సెంటర్ ద్వారా సమాచారం-3255 వ్యాధులకు వైద్యం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : గత ప్రభుత్వ హయాంలో అరకొరగా ఉన్న ఆరోగ్యశ్రీ వైద్యసేవలను ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం విస్తృతం చేసి మొత్తంగా 3255 వ్యాధులను డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకం పరిధిలోకి తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుం దని ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్, స్థానిక మున్సిపల్ 5వ వార్డు కౌన్సిలర్ తుంగా వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన 6వ వార్డు కౌన్సిలర్ నాగిరెడ్డితో కలిసి తన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తుంగా మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజలకు సైతం పెద్ద వైద్యం అందుబాటులోకి తీసుకురావాలన్న తపనతో ఇప్పటికే వైద్య రంగంలో అనేక విప్లవాత్మక సంస్కరణలను చేపట్టిన ప్రభుత్వం మరో ముందడుగు వేసి ఆరోగ్యశ్రీ పరిధిలోకి 809 కొత్త వ్యాధులు చేర్చడం ద్వారా 2446గా ఉన్న సంఖ్యను 3255గా మార్చడం జరిగిందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఆరోగ్యశ్రీ పరిధిలోకి కరోన, బ్లాక్ ఫంగస్, మిస్-సి వంటి జబ్బులను చేర్చిన ఘనత వైసీపీ ప్రభుత్వానికి దక్కిందన్నారు. అలాగే చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వారికి జీవనోపాధికి లోటు లేకుండా వైఎస్ఆర్ ఆరోగ్య ఆసరా ద్వారా రోజుకు రూ.225 చొప్పున నెలకు రూ.5వేలు రెండు నెలలు అయితే రూ.10వేల వంతున వైద్యుల సూచన మేరకు భృతిని అందిస్తూ దేశంలో ఆదర్శంగా నిలిచిన ప్రభుత్వం తమదేనన్నారు. విపక్షాలు ప్రభుత్వంపై బురదజల్లడం మాని అభివృద్ధి, సంక్షేమానికి మద్దతునివ్వాలని ఆయన సూచించారు. లేనిపక్షంలో జరగబోవు ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెబుతారని ఆయన జోస్యం చెప్పారు.

పందులను ఊరి బయటికి తరలించాలి:ఎంపిపి

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల కేంద్ర పరిధిలోని ఉన్న పందులను ఇచ్చిన గడువు లోపల పందులను ఐదు కిలోమీటర్లు దూరంలో ఉంచు కోవాలని పందుల యాజమా న్యాలతో ఎంపీపీ వీరనారాయణ రెడ్డి చర్చించారు. శనివారం మండల పరిషత్ కార్యాలయం వద్ద మండల అభివృద్ధి అధికారి అధ్యక్షతన సమావేశం ఏర్పాటుచేశారు. సోమిరెడ్డిపల్లె సర్పంచ్ రామయ్య, ఎస్ఐ విద్యాసాగర్ పందుల యజమానులతో చర్చలు జరిపారు. బుధవారంతో గడువు ముగుస్తుందని పందులను ఊరిబయటికి తరలించాలని మీకు ఇచ్చిన గడువు లోపల పందులను తొలగించకపోతే మీపై చర్యలు తప్పవని అన్నారు. పందుల యాజమాన్యాలకు ఊరు బయట ప్రభుత్వ భూమిని కేటాయించడం జరిగిందని, అక్కడే పందుల పెంపకం చేసుకోవచ్చని అన్నారు. చుట్టు కంచె చేయించుకొని ప్రభుత్వం నుండి కొంత ఆర్థికసహాయం అందిస్తామని అన్నారు. రాబోయే రోజుల్లో పందుల యాజమాన్యాలకు ప్రభుత్వం నుంచి సబ్సిడీ లోన్లను అందించే విధంగా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్‌రావు, వైసీపీ నాయకులు దుగ్గిరెడ్డి, నాగార్జుననాయుడు, బండి సుబ్బయ్య, పందుల యాజమానులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి పోటీలకు డిపవి భారతీ విద్యా మందిర్ విద్యార్థులు

విశాలాంధ్ర - కమలాపురం : మండల పరిధిలోని నల్లింగాయపల్లె గ్రామంలో డిపవి భారతి విద్యా మందిర్ విద్యార్థులు అండర్ 14 బాలికల కబడ్డీ కే సాయి సుమన్న ఎం. నాగ లిఖితరెడ్డి లక్ష్మి ఖో.ఖో విభాగంలో వైశాలి బాల్ బ్యాట్మెంట్ విభాగం నుండి బాలికలు ఐదు బాలురు నలుగురు అండర్ 17 బాలికల విభాగంలో వాలీబాల్ క్రీడా పోటీలలో నలుగురు విద్యార్థులు త్రోబాల్ విభాగం నుండి నలుగురు విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. అండర్ 14 బాలుర విభాగంలో కబడ్డీ క్రీడ భాగంలో చంద్ర ఓబుల్ ఖో.ఖో ఓబుల్ సత్య ప్రతిభ కనబరిచారు. అధర్ టిక్ అండర్ 14 బాలికల విభాగంలో షాట్ పుట్ డిస్క్ త్రో విభాగం ప్రథమ స్థానం నందు దీక్షిత సుమమ్మ ద్వితీయ స్థానం లాంగ్ జంప్ ద్వితీయ స్థానం రెడ్డి లక్ష్మి అండర్ 17 బాలికల విభాగంలో షాట్ పుట్ డి. వర్షిత కౌషర్ అండర్ 14 బాలుర విభాగంలో ఉమా మహేశ్వర్ రెడ్డి విజేతలుగా నిలిచారన్నారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్. కిషోర్ కుమార్ మాట్లాడుతూ కమలాపురం నియోజకవర్గం స్థాయి క్రీడా పోటీలు ఈనెల 27, 28 తేదీల్లో అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో క్రీడా పోటీలు నిర్వహించారన్నారు. అందులో మా పాఠశాలకు చెందిన విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారని ఆయన తెలిపారు అంతకుముందే విద్యార్థులను ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వాయామ ఉపాధ్యాయుడు చందు క్రీడల విజేతలుగా నిలిచిన విద్యార్థులు అభినందించారు. రానున్న రోజుల్లో పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు గుర్తింపు తీసుకురావాలని ఆయన ఆక్షేపించారు.

బుద్ధ ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ పై రిటైర్డ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరం మూల వంక దగ్గర ఊటుకూరు గ్రామ పొలంలో నిర్మితమవుతున్న భావన టౌన్షిప్‌ని తక్షణమే నిలిపివేయాలని బుద్ధ ఇన్ఫ్రాస్ట్రక్చర్ల జరిగిన అక్రమాలపై రిటైర్డ్ రిటైర్డ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించడానికి రాష్ట్రస్థాయి ప్రతిపక్ష పార్టీలు పూనుకోవాలని 27,28 తేదీల్లో ప్రతిపక్ష పార్టీల నేతలను కలిసి వినతి పత్రాలు సమర్పించినట్టు రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి శనివారం తమ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేరుతోటి గుమ్మా రాజేంద్రనాథ్ రెడ్డి ప్రభుత్వ భూములను అక్రమ మార్గాల్లో స్వాధీనం చేసుకొని ,వాటిని సక్రమం చేసుకొని వందల వేల కోట్ల ప్రభుత్వ ఆస్తిని రియల్ ఎస్టేట్ గా మార్చి సెంటు 13 లక్షల రూపాయలు చొప్పున అమ్ముతున్న వైనాన్ని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శైలజనాథ్, సిపిఎం, జనసేన పార్టీల నాయకులకి వినతి పత్రాలు అందించి పూర్తి వివరాలను వివరించామన్నారు. రాష్ట్రస్థాయి అధికారులు అందరికీ కూడా దీంట్లో జరిగిన అక్రమాలని, రియల్ ఎస్టేట్ మాఫియా యొక్క విషయాలని సమగ్రంగా వందల పేజీల ఆధారాలతో సమర్పిం చడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా సీసీఎల్ఏ ,మున్సిపల్ డైరెక్టర్, సంచాలకులు పట్టణ ప్రణాళిక, రాష్ట్రస్థాయి అధికారులు అందరికీ చీఫ్ సెక్రటరీకి వీటిపై ఆధారాలు సమర్పించడం జరిగింది అని తెలిపారు. అధికారులు సానుకూలంగా స్పందించారని దీనిపై లోతుగా విచారిస్తామని

ఏఐసీబీసీడబ్ల్యుయు, ఎఐటియుసి అనుబంధం జాతీయ మహాసభలు జయప్రదంచేయండి

విశాలాంధ్ర-కడప రూరల్ : కడప నగరంలోని చిలకల బావి దగ్గర ఉన్న హెూచిమెన్ భవన్ ఏఐటీయూసీ ఆఫీసులో శనివారం జాతీయ మహాసభల కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.నాగసుబ్బారెడ్డి. ఏపీ బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఉద్దె మద్దిలేటి మాట్లాడుతూ భారతదేశంలో వ్యవసాయం తరువాత అతి పెద్ద రెండవ రంగం భవన నిర్మాణ రంగం. మొత్తం భారతదేశ జనాభా 130. కోట్లు ఉంటే అందులో 40 మిలియన్ల నిర్మాణ రంగంలో పనిచేయు కార్మికులు ఉన్నట్లు భారతదేశ గణాంకాలు చెబుతున్నాయి. దాదాపు 92శాతం మంది కార్మికులు 'నో వర్కు నో పే'లో ఉంటే అందులో భవన మరియు ఇతర నిర్మాణ కార్మికులే అధిక సంఖ్యలో ఉన్నారని ప్రభుత్వాలే పేర్కొంటున్నాయి. కాని ఇంత పెద్ద సంఖ్యలో ఉన్న ఈ భవన నిర్మాణ కార్మికులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒరగబెట్టింది ఏమిటి? ఈ కార్మికుల సంక్షేమం కోసం 1996లో కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో చట్టంచేసి భవన

నిర్మాణ కార్మికుల సంక్షేమానికి ప్రతి నిర్మాణ సముదాయాల నుండి 1శాతం సెస్ వసూలు చేసి దాని ద్వారా వచ్చిన సొమ్ముతో నిధిని ఏర్పాటుచేసి పటిష్టంగా అమలుచేసి, భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలని తెల్పింది. కాని దానిని సక్రమంగా అమలుచేసిన పాలకులు లేరు. పైగా ప్రస్తుతం ఉన్న మోడి ప్రభుత్వం ఉన్న చట్టాలనే ఊడపీకే పనిలో ఉన్నది. మనం పోరాటాల ద్వారా సాధించుకున్న 1996 చట్టాన్ని నాలుగు లేబరు కోడ్లలో కలిపివేసింది. భవన నిర్మాణ కార్మికులకు

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.నాగసుబ్బారెడ్డి

తీవ్ర నష్టం కల్గుతుంది. అదీకాక ఇటీవల దేశంలో వివిధ రాష్ట్రాలలో ప్రభుత్వాలు ఈ చట్టానికి తూట్లు పొడిచి వేల కోట్లు వాడుకుని వారి ప్రభుత్వ అవసరాలకు దారిమళ్లిస్తున్నారు. ఈ విషయం స్వయాన కేంద్ర ఆడిట్ జనరల్ (కాగ్) నివేదిక వెల్లడించింది. దేశం మొత్తంలో 29 వేల కోట్లు వాడుకున్నట్లు కాగ్ ప్రకటించింది. ఈ విషయంలో సుప్రీం కోర్టు కూడా కేంద్ర ప్రభుత్వానికి అక్షింతలు వేసింది. కావున మోడి ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు చాలా నష్టం కలగజేసింది అన్నారు. నవంబర్ 26, 27, 28 తేదీలలో రాజమండ్రిలో జరుగు జాతీయ మహాసభలను భవన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వారు కార్మికులకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఏపీ బిల్డింగ్ అండ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం జిల్లా నాయకులు బి. రామాంజనేయులు, ఏసోబు, రాధాకృష్ణ, బాలాజీ, నాగేశ్వరరావు, ఇమ్మానియేల్, సుబ్బరాయుడు, సురేష్, ఐజాక్, దావీద్, తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ బోర్డు ఆస్తులు కాపాడడంలో ప్రభుత్వం విఫలం:టిడిపి

విశాలాంధ్ర - చెన్నూరు : ఉమ్మడి కడప జిల్లాలో వక్ఫ్ గజిట్ ప్రకారం 1927.40 ఎకరాలు భూమి ఉన్నది. ఆ భూమి వైసీపీ ప్రభుత్వం లో రక్షణ లేకుండా పోయినదని జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్ అన్నారు. శనివారం విలేకరుల సమావేశములో అక్బర్ మాట్లాడుతూ కడప సిటీ నందు 58.82 ఎకరాలు వక్ఫ్ భూమి ఎక్కడ ఉన్నదో, ఏమైందో ప్రభుత్వం చూపియ్యాలని డిమాండ్ చేశారు. ఏపీలో పూర్వము ముస్లిమ్స్ రాబోవు ముస్లిమ్స్ అవసరాలకు,

అభివృద్ధికి, వారి కష్టార్జితాన్ని కాపాడాలని వక్ఫ్ బోర్డు కు ఇస్తే దుర్మార్గంగా ఎమ్మెల్యే, ఎంఎల్‌సిలు దొంగ రిజిస్ట్రేషన్, లీజులతో కబ్జాలు చేసుకొని అందులో కట్టడాలు నిర్మించి అక్రమాలకు పాల్పడుతున్నారని అట్టి వాటి భూములను సీఎం జగన్ మోహన్ రెడ్డి, డిప్యూటీ సీఎం అంజద్ బాషా, రెవిన్యూ మంత్రి విఫలం అయ్యారని తెలిపారు. ఇక రెవెన్యూ యంత్రాంగం దున్నపోతు నిద్రలో ఉన్నదని అందుకు కారణం 30 సంవత్సరాలనుండి 40సంవత్సరాల వరకు హై కోర్ట్ అని జిల్లా కోర్ట్ అని మగ్గు తున్నాయని దానికి కారణం రెవిన్యూ శాఖ నే అన్నారు. టీడీపీ ప్రభుత్వంలో వక్ఫ్ బోర్డు ఆస్తులను కాపాడాలని జీవో 18 ద్వారా జిల్లా ప్రొటెక్షన్ కమిటీ లో జిల్లా కలెక్టర్, ఎస్పీ, జాయింట్ కలెక్టర్, డీఆర్ఓ, ఇలా 12 అధికారులతో మూడు నెలలకు వకసారి రివ్యూ జరిపి చర్యలు తీసుకోవాలి కని ఈ ప్రభుత్వం లో అధికారులు చేతులేత్తారన్నారు. ఇక మీదట ప్రజలు కాపాడాలని లేనియెడల మిగిలి ఉన్న వక్ఫ్ ఆస్తులు కూడా కబ్జా చేస్తారని ప్రజా స్వామ్య వాదులు ముస్లిమ్స్ మాన్యాల కోసం కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సయ్యద్ రహిమాన్, రాజంపేట అబ్దుల్ సలాం, దర్బార్ పాల్గొన్నారు.

పట్టణ అభివృద్ధి కోసం ప్రభుత్వం కేటాయించిన నిధులు ఎక్కడ :సిపిఐ

విశాలాంధ్ర-బద్వేల్ : సిపిఐ బద్వేల్ పట్టణ సమితి ఆధ్వర్యంలో స్థానిక జె.వి భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో పట్టణ కార్యదర్శి పి. బాలు మాట్లాడుతూ బద్వేల్ మున్సిపాలిటీ బద్వేల్ పట్టణ అభివృద్ధి కోసం 130కోట్ల రూపాయల నిధులను ప్రభుత్వం కేటాయించినప్పటికీ ఇప్పటివరకు కేవలం 65 కోట్లు ఖర్చు చేశామని ఒక్క సీసీ రోడ్లకే పరిమితం చేసి అభివృద్ధిని పట్టించుకోకుండా అధికారులు అధికార పార్టీ నాయకులు నిర్లక్ష్యం

వహించడం సరైంది కాదని పేదల నివాసం ఉన్న కాలనీలలో కనీసం సిసి రోడ్లు కూడా వేయకుండా నిర్లక్ష్యం చేశారని ఇది పేదలను అభివృద్ధికి దూరం చేయడమేనని వారన్నారు. పట్టణంలో స్మశానవాటికులను సైతం ఆక్రమణ చేసి కబ్జాదారులు ఎక్కడైనా ఖాళీ స్థలం కనిపిస్తే కబ్జా చేసి కట్టడాలు కడుతున్నారని వారిని ప్రోత్సహిస్తున్నట్టు మునిసిపల్ అధికారులు వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. 130కోట్ల రూపాయల ఖర్చు చేసిన నిధులలో అనేక ఆరోపణలు ఉన్నాయని ఎక్కడ ఖర్చు పెట్టారో ఎంత ఖర్చు పెట్టారో లెక్కలు ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందని పేదల నివసిస్తున్నటువంటి కాలనీలలో ఎందుకు సిసి రోడ్లు వేయడం లేదు. ఎందుకు మంచినీటి సౌకర్యాలతో పాటు మౌలిక సదుపాయాలు కల్పించడంలో అధికారులు వివక్ష చూపడానికి కారణాలు చెప్పాల్సిన అవసరం ఉందని ప్రజలకు అధికారులు జవాబుదారీగా ఉండాల్సిన వాళ్లు ప్రజలపై భారంగా కనిపిస్తున్నారని ఆయన అన్నారు. అధికారులు ఇప్పటికైనా కళ్ళు తెరిచి పేదల నివాసం ఉన్నటువంటి ప్రాంతాలపైన దృష్టి పెట్టి పేదల కాలనీలో అభివృద్ధికి బాటలు వేయాలని ఆయన కోరారు లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో దశల వారి పోరాటాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సహాయ కార్యదర్శి జివిఎల్ నరసింహ, జిల్లా సమితి సభ్యులు పి వెంకటరమణ, ఏఐటియుసి ఏరియా కార్యదర్శి పివి రమణ, ఏఐటియుసి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఇమ్మానుయేల్, నాగేష్, పట్టణ కార్యవర్గ సభ్యులు పెంచలయ్య, సంజీవ్ బాబు, సుబ్రహ్మణ్యం, హరి, ఏఐఎస్ఎఫ్ ఏరియా కార్యదర్శి అశోక్, పట్టణ కన్వీనర్ లక్ష్మణ్ బన్నీ తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీచేసిన డీఎంహెచ్ఓ

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్‌లో భాగంగా శనివారం మల్లెపల్లె సచివాలయం నందు మండల వైద్యాధికారి ఫల్లణిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని అడిషనల్ డీఎంహెచ్ఓ ఖాదర్‌వల్లి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఫ్యామిలీ ఫిజిషన్ కాన్సెప్ట్‌కు సంబంధించిన వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది గ్రామాలలో వర్షాభావ సీజన్‌లో భాగంగా విశజ్వరాలు వస్తాయని వైద్య పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో గ్రామాలలో మురికి కాలువలో నీళ్లు, దిబ్బల వద్ద అధికంగా దోమలు ఉంటాయని అన్నారు. దోమల వల్ల జ్వరాలకు గురికాకుండా చూడాలన్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ఏఎన్ఎంలు ఇంటిం టికి వెళ్లి ఆరోగ్య సమస్యలను ఎప్పటి కప్పుడు నమోదు చేసి తగు సూచనలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి ఫల్లణిరాజ్‌తో పాటు వెంగళరావు, హెల్త్ అసిస్టెంట్ మాధవనాయుడు, రక్తపరీక్ష అధికారి రమణకుమార్, ఏఎన్ఎం నర్సమ్మ, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

కరెంట్ షాక్‌తో ముగ్గురు రైతుల మృతి చెందడం బాధాకరం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ప్రభుత్వ నిర్లక్ష్యంతో ముగ్గరి రైతుల మృతికి వైసీపీ ప్రభుత్వం బాధ్యత వహించాలని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసలరెడ్డి అన్నారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించడం తెలుసు కానీ నాణ్యతమైన విద్యుత్ ఇవ్వడం ప్రభుత్వనికి తెలియదాని ప్రశ్నించారు. మీటర్ల పేరిట వేల కోట్ల స్కామ్ చేయడం తెలుసు విద్యుత్ ఛార్జీలు పదేపదే పెంచడం వైసీపీకి ప్రభుత్వానికి తెలుసన్నారు. విద్యుత్ ప్రమాదాలను నివారించడం మాత్రం వైసీపీ ప్రభుత్వానికి తెలియదా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.వైసీపీ

టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాస రెడ్డి

ప్రభుత్వం రైతులపై నిర్లక్ష్య ధోరణిగా వ్యవహరించడం సిగ్గు చేటు అని మండిపడ్డారు. అవసరమైన సిబ్బంది నియామకం ఈ ప్రభుత్వానికి తెలియదా అని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. పొలంలో పురుగుల మందు పిచికారి చేసేటప్పుడు కరెంటు వైరు తెగి పడి పోవడంతో షాక్ కొట్టి మృతి చెందడం బాధాకరమన్నారు. మృతి చెందిన రైతులకు ప్రభుత్వం తక్షణం కుటుంబానికి 50 లక్షలు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. మృతి చెందిన రైతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియచేసారు.

పొదుపు నేర్చుకో - భవిత మార్చుకో

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : ఇంత చిన్న వయసులో పొదుపు నేర్చుకోవడం అలాగే పెద్దయ్యే వరకు కొనసాగించడం ద్వారా మీ భవిత మార్చుకోవచ్చు అలాగే చదువుతోపాటు సంస్కారం కూడా నేర్చుకోవాలని మీరు చాలా అదృష్టవంతులని చిన్న వయసులోనే అబ్దుల్ కలాం సూక్తులు స్వామి వివేకానంద సూక్తులు తల్లిదండ్రులకు పాద నమస్కారాలు సూర్య నమస్కారాలు ఆసనాలు సుభాషితాలు పద్యాలు శ్లోకాలు దేశభక్తి గేయాలు నేర్చుకోవడం మీ అదృష్టం అని ఇవన్నీ చేస్తూ నేర్పిస్తూ చిన్నారులను బడిబాట పట్టిస్తూ తర్వాత పొదుపు బాట పట్టిస్తున్న మీ ప్రధానోపాధ్యాయులు తుపాకుల శ్రీనివాసులు మీ గ్రామానికి దొరకడం ఈ గ్రామ అదృష్టం అని అన్నారు. ప్రపంచ పొదుపు దినోత్సవం సందర్భంగా ప్రధానోపాధ్యాయులు తుపాకుల శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మొక్కై వంగనిది మానై వంగునా అన్నట్లు చిన్న వయసులోనే ఇవన్నీ నేర్చుకొని మీరు మంచి సంస్కారవంతులుగా ఎదగాలన్నారు. సంస్కారం లేని చదువు వ్యర్థమన్నారు చిరుప్రాయంలోనే మీరు పొదుపు అనే మంచి అలవాటును నేర్చుకోవడం మీ అదృష్టం అన్నారు. మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు కెప్టెన్ రాముడు మాట్లాడుతూ నిజాయితీగా సత్యవంతంగా ఎదగాలన్నారు. అత్యధిక మొత్తం పొదుపు చేసిన ప్రవల్లిక చరిత అశ్వినిలతోపాటు టాప్ టెన్ పొదుపు విజేతలకు బహుమతుల పంపిణీ ఎస్సై హరిప్రసాద్ మరియు రాముడు చేతుల మీదుగా పంపిణీ చేయించారు.ఈ కార్యక్రమంలో మహిళా పోలీసులు సుమతి, హరిత పేరెంట్స్ కమిటీ చైర్మన్ వనిత సభ్యులు సుజాత, రమాదేవి, సుబ్బమ్మ, ప్రసాద్ ఉన్నారు.

ఉపముఖ్యమంత్రికి ఘన సన్మానం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని దాదాపు 9శాతం ఉన్న మైనార్టీల సంక్షేమాన్ని ఉద్దేశించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన ఆంధ్రప్రదేశ్ మైనారిటీస్ కాంపోనెంట్ యాక్ట్ 2022 ను అమలు చేసే దిశలో భాగంగా దాదాపు 16 లైన్ డిపార్ట్మెంట్ లతో సమావేశం జరిపి ఆ సమావేశంలో రాబోవు బడ్జెట్ ప్రతిపాదనలో దామాషా పద్ధతిపై బడ్జెట్ కేటాయింపులు చేయవలసిందిగా ఉపముఖ్యమంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అధికారులను ఆదేశించిన దరిమిలా ఈ అంశాన్ని డిప్యూటీ సీఎం ఈ చర్యని సర్వత్ర హర్ష వ్యక్తం చేస్తూ మైనార్టీల సంక్షేమ కొరకు అహరిశలు శ్రమిస్తున్న డిప్యూటీ సీఎం ప్రభుత్వానికి తమ మద్దతు ఎల్లవేళలా ఉంటుందని తెలుపుతూ శనివారం సన్మాన కార్యక్రమం చేయడం జరిగింది. పలు ఉద్యోగ పలు ఉద్యోగ మైనార్టీ సంఘాలు వర్షం వ్యక్తం చేశారు. అలాగే రాష్ట్రంలోని ఉర్దూ మీడియం పాఠశాలల స్థితిగతులపై పాఠశాలల అభివృద్ధి మరియు విద్యార్థుల శాతాన్ని పెంచుకునే దిశలో ఏ చర్యలు చేపడితే బాగుంటుంది అనే అంశంపై ఉద్యోగ సంఘాల నుంచి మరియు ఉర్దూ భాషాభివృద్ధి సంఘాల నుంచి వినతి పత్రాలు అభ్యర్థనలు ఇవ్వవలసిందిగా డిప్యూటీ సీఎం కోరిన దరిమిలా ఇటువంటి ఉర్దూ భాషను అభిమానించే నాయకులు మన మధ్యన ఉండటము మాకు ఎంతో గర్వకారణం అని తెలుపుతూ ఆనందం వ్యక్తం చేశారు.

చైర్మెన్ ఆధ్వర్యంలో మహిళల ఆత్మగౌరవ దీక్ష

పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి, కౌన్సిలర్ రాచమల్లు రమాదేవి

విశాలాంధ్ర -ప్రొద్దుటూరు: మున్సిపల్ చైర్మెన్ భీమునిపల్లె లక్ష్మి దేవి ఆధ్వర్యంలో స్థానిక శివాలయం సర్కిల్‌లో ప్రొద్దుటూరు మహిళలు ఆత్మగౌరవ దీక్ష రెండో రోజు నిర్వహించారు. ఈ దీక్షలో ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి సతీమణి రాచ మల్లు రమాదేవి, వైస్‌చైర్మెన్ బంగారురెడ్డి సతీమణి పాతకోట కృష్ణవేణి పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రొద్దుటూరులో టీడీపీ నాయకులు చేసిన డ్వాక్రా మహిళలపై దాడిని ఖండిస్తూ నారాలోకేష్ క్షమాపనలు చెప్పాలంటూ డిమాండ్ చేశారు. డ్వాక్రా సంఘాల మహిళల డబ్బును తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు వారి ఖాతాల్లో జమచేయకుండా చేతివాటం ప్రదర్శించి స్వాహా చేయడం దారుణం అన్నారు. అలాంటి వారికి టీడీపీ నాయకులు వత్తాసు పలకడం అన్యాయం అన్నారు. వారి నుంచి డబ్బులు వసూలు చేసి బాధితులకు న్యాయం చేసేవరకు పోరాటం సాగిస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా పట్టణ మహిళా అధ్యక్షురాలు కోనేటి సునంద, కౌన్సిలర్లు గరిశపాటి లక్ష్మీదేవి, కోనేటిసునంద, కొవ్వూరు జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన నియోజకవర్గస్థాయి క్రీడాపోటీలు

విశాలాంధ్ర-మైదుకూరు : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్జీఎఫ్) ఆధ్వర్యంలో మైదుకూరులో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలు విజయవంతంగా ముగిశాయి. స్థానిక మేధా డిఫెన్స్ అకాడమీ మైదానంలో నిర్వహించిన ఈ పోటీల్లో రెండో రోజు నియోజకవర్గం నుంచి వెయ్యి మంది బాలబాలికలు పాల్గొన్నారు. పరుగు పందెం, టెన్నికాయిట్, ఖోఖో, బాల్ బాడ్మింటన్, షటిల్, కబడ్డీ, యోగా, త్రోబాల్, డిస్కస్ త్రో అంశాల్లో బాలురు, బాలికల విభాగాల్లో అండర్-14, 17 జట్లను, అథ్లెటిక్స్‌లో మొదటి, రెండో స్థానాల్లో నిలిచిన బాలురు, బాలికలను జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు ఎపీఎస్‌పి నియోజక వర్గ ఇన్చార్జి శివారెడ్డి తెలిపారు. పోటీల నిర్వహణలో పీఈటీలు పాల్గొన్నారు.

క్రీడల ద్వారా ఆరోగ్యం

అండర్-14, 17 విభాగాలకు ఎంపికలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : జోనల్‌స్థాయిలో జరిగే బాలబాలికల క్రీడా పోటీలకు సంబందించి స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో శనివారం క్రీడాకారుల ఎంపిక కార్యక్రమం జరిగింది. అండర్-14, 17 విభాగాలకు సంబందించి ఈ ఎంపికలు జరిగాయి. కార్యక్రమాన్ని స్థానిక మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించినప్పుడే క్రీడాస్ఫూర్తి విరాజిల్లుతుందని పేర్కొన్నారు. అంతకుముందు వీరు క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగన్నాథ్, కౌన్సిలర్ రాచమల్లు రాజవర్ధన్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాబురెడ్డి, పీఈటీ తిరుపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మంగారి సేవలో ఏపీజీఈఏ ప్రెసిడెంట్

విశాలాంధ్ర -బ్రహ్మంగారి మఠం: ఆంధ్రప్రదేష్ రాష్ట్ర గవర్నమెంట్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షులు కె.ఆర్ సూర్యనారాయణ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారిని దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి ఆలయ మర్యాదలతో ప్రత్యేక స్వాగతం పలికి పూజ కార్యక్రమాలు చేపట్టారు. పూలమాలలతో సత్కరించి బ్రహ్మంగారి కాలజ్ఞానం గురించి వారికి వివరించారు. బ్రహ్మంగారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. అనంతరం ఆయన అక్కడి నుండి బద్వేల్ పట్టణంలో ఏపీజీఈఏ నూతన కార్యాలయాన్ని ప్రారంభోత్సవానికి వెళ్లారు. వీరి వెంట బ్రహ్మంగారి మఠం హెల్త్‌సిబ్బంది మాధవనాయుడు, రామతీర్థం తదితరులు పాల్గొన్నారు.

భూ విలువ నిర్ధారణకు గ్రామసభలు



విశాలాంధ్ర-యర్రగుంట్ల : జాతీయ రహదారి నిర్మాణానికి సంబందించి భూములు కోల్పోనున్న రైతులతో శనివారం అధికారులు గ్రామసభలు నిర్వహించారు. పెద్దనపాడు గ్రామ రైతుల నుండి 52 ఎకరాలు, కోడూరు 55, సుంకేసుల 31, తిప్పలూరు గ్రామ రైతుల నుండి 18 ఎకరాల వంతున భూమి సేకరించనున్నారు. ఆయా గ్రామాల్లో జరిగిన గ్రామసభల్లో భూములు కోల్పోనున్నరైతులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా తిప్పలూరు గ్రామ రైతులకు ఎకరాకు సుమారు రూ.17.60లక్షలు, సుంకేసుల రూ.17.90, పెద్దనపాడు రూ.10, కోడూరు రైతులకు రూ.13.90 లక్షల వంతున పరిహారం అందే అవకాశం ఉంది. ఈ కార్యక్రమంలో మండల తాహసీల్దార్ నాగేశ్వరరావు, ఎస్ఐ వెంకటకృష్ణయ్య, ఆర్ఐ సాంబశివారెడ్డి, ప్రభుత్వ మాజీ సలహాదారు అంబటి కృష్ణారెడ్డి, కోడూరు, పెద్దనపాడు సర్పంచ్‌లు వాసుదేవరెడ్డి, సాంబశివారెడ్డి, మండల ఉపాధ్యక్షులు మల్లు వెంకటమోహన్‌రెడ్డి, ఆయా గ్రామాల రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర - కమలాపురం : శుభకార్యాన్ని పునస్కరించుకొని యాజకులకు నిరాశకులకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. (హెూంగార్డ్ సునీల్) సంబంధిత బంధువులుతో ఆర్థిక సహకారాలతో స్థానిక జైలు శాఖ సూపరింటెండెంట్ గంగాధర్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ నగరంలో సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో పుణ్యఫలమని తెలిపారు. వీధుల్లో రోడ్లపైన దర్గా ఆవరణలో, రైల్వే స్టేషన్ ప్రధాన కూడలి వద్ద యాచకులకు, నిరాశ్రయులకు రాత్రి నగర వీధుల్లో రోడ్డు పక్కన పెట్రోల్ బంక్‌ల వద్ద రైల్వేస్టేషన్లో తీవ్రచలిలో ఇబ్బందులు పడుతు 80 మందిని గమనించి వారికి దుప్పట్లు ఇచ్చి మానవత్వాన్ని చాటుకున్నారు. అలాగే దుప్పట్లు ఇచ్చిన (హెూంగార్డు సునీల్)కు ట్రస్ట్ తరపున ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ విజయ్‌బాబు, సునీల్, శ్యామ్, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినిని చితకబాదిన హెడ్‌మాస్టర్

విశాలాంధ్ర-కడప: తరగతిగదిలో కేవలం సీలింగ్ ఫ్యాన్ ఆన్‌చేసిందనే నెపంతో ఓ విద్యార్థినిని ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణయ్య చితకబాదిన సంఘటన శనివారం వేంపల్లెలో చోటు చేసుకుంది. వివరాలిలావున్నాయి. వేంపల్లెకు చెందిన వెన్నెల అను విద్యార్థిని స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతోంది. ఈ నేపథ్యంలో ఆ విద్యార్థిని సహచర విద్యార్థినిలతో కలిసి శనివారం పాఠశాలకు వెళ్లింది. అయితే తరగతిగదిలోకి వెళ్లిన తర్వాత ఆ విద్యార్థిని ఫ్యాన్ వేసింది. ఆ తర్వాత తరగతిగదిలోకి ప్రవేశించి ప్రధానోపాధ్యాయుడు ఫ్యాన్ వేసింది ఎవరిని ప్రశ్నించారు. ఇందులో కొంత మంది విద్యార్థులు వెన్నెల పేరు చెప్పారు. దీంతో ఆవేశం కట్టలు తెంచుకున్న ప్రధానోపాధ్యాయుడు విద్యార్థినిని చితకబాదాడు. ఈ విషయాన్ని సదరు విద్యార్థిని ఇంటికి వెళ్లి తల్లిదండ్రులకు చెప్పింది. అంతరం తల్లి పాఠశాలకు వచ్చి తమ బిడ్డను ఎందుకు కొట్టావని ప్రధానోపాధ్యాయుడిని ప్రశ్నించారు. ఇకమీదట ఇలా జరిగితే బాగుండదని సదరు హెచ్ఎమ్‌కు వార్నింగ్ ఇచ్చారు కాగా ఇక్కడే సస్పెన్షన్‌కు గురైన వెంకటరమణకు ఉన్నత స్థాయి అధికారుల సహకారంతో తిరిగి ఇక్కడే పోస్టు వేయించుకున్నట్లు పలువురు ఉపాధ్యాయులు వెల్లడించారు.

విశాలాంధ్ర
వైఎస్ఆర్ కడప జిల్లా

ప్రజల చెంతకే ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ సెంటర్:జడ్పీ సిఈవో

విశాలాంధ్ర - చెన్నూరు : ప్రజల చెంతకే వెళ్లి ఆధార్ అప్డేట్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని జిల్లా పరిషత్ సీఈవో సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఆధార్ ఎన్రోల్మెంట్ సెంటర్‌ను పరిశీలించారు. అనంతరం చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 60 ఆదార్ సెంటర్లు పనిచేస్తున్నాయని తెలిపారు. ఈ ఆధార్ కేంద్రాలలో రోజురోజుకు ప్రజలు వెళ్లి అప్డేట్ చేయించుకోవడం ఎక్కువ శాతం నమోదు అవుతుందని, ఈ ఆధార్ సెంటర్లు నవంబర్ 6 వ తేదీ వరకు పనిచేస్తాయని పేర్కొన్నారు. ప్రతి సచివాలయ పరిధిలోను ప్రజల అవసరార్థం ఆదర్ సెంటర్ను ఏర్పాటు చేస్తామని, అందుకోసమే ప్రభుత్వం మొబైల్ ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అలాగే మండలంలో బాలుర ఉన్నత పాఠశాలలో ఒకటి, మరియు బలిసింగాయపల్లిలో ఒకటి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కచ్చితంగా 15 సంవత్సరాలు ఆధార్ కార్డును అప్డేట్ చేయించుకొని వారు తప్పకుండా ఆధార్ సెంటర్లలో ఉచితంగానే అప్డేట్ చేయిస్తారని పేర్కొన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులు వారి పిల్లలవి కూడా అప్డేట్ చేయించుకోవాలని కోరారు. బాలుర ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించి అక్కడే భోంచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, ఎంపీడీవో జాన్ వెస్లీ, ఈఓపిఆర్డి సురేష్ బాబు, పంచాయతీ కార్యదర్శి రామసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొళాయి కనెక్షన్లను రెగ్యులర్ చేయించాలి:చైర్మన్

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: పట్టణ పరిధిలో అక్రమ కొళాయిలను గుర్తించి వెంటనే వాటిని రెగ్యులర్ చేయించాలని మున్సిపల్ సిబ్బందికి చైర్మన్ డాక్టర్ వరప్రసాద్ సూచించారు. పట్టణ పరిధిలోని పలు ప్రాంతాలను శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా సిబ్బంది మస్టర్ పాయింటును తనిఖీ చేశారు. నీటి వృధాను అరికట్టాలని సిబ్బందిని ఆదేశించారు. అక్రమ కొళాయి కనెక్షన్లను కలిగిన గృహ యజమానులు వెంటనే వారి ఇంటి కొళాయి కనెక్షన్లను రెగ్యులర్ చేయించుకునేలా అవగాహన కల్పించాలన్నారు. లేని పక్షంలో ఏటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా సదరు కొళాయి కనెక్షన్‌ను తొలగిస్తా మని హెచ్చరించారు. సచివాలయం ఆమెనిటీ సిబ్బంది అక్రమ కొళాయి కనెక్షన్ల పై ప్రత్యేక దృష్టి సారించాలని, అక్రమ కొళాయి కనెక్షన్లను గుర్తించి వాటిని తొలగించు విషయంలో సిబ్బంది నిర్లక్షం వహిస్తే వారిని విధుల నుంచి తొలగించడమే కాకుండా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన సిబ్బందిని హెచ్చరించారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనరు నరసింహారెడ్డి తదితరులు ఉన్నారు.

ఏఎఫ్‌యూలో ఘనంగా అంతర్జాతీయ యానిమేషన్ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ లో అంతర్జాతీయ యానిమేషన్ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా ఇంచార్జ్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మునగాల సూర్య కళావతి, రిజిస్టర్ ప్రొఫెసర్ ఈసీ సురేంద్రనాథ్ రెడ్డి హాజరై ఎమిలీ కోల్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. యానిమేషన్ దినోత్సవం పురస్కరించుకుని వర్శిటీ లో ఎగ్జిబిషన్ ప్రారంభించారు. ఇంఛార్జ్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మునగాల సూర్య కళావతి మాట్లాడుతూ ఈ యానిమేషన్ కోర్సును డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ లో ప్రవేశ పెట్టడం రాష్ట్ర విద్యార్థులకు వరమన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రిజిస్టర్ రాజేష్‌కుమార్ రెడ్డి, సూపరింటెండెంట్ పవన్ కుమార్ రెడ్డి, యానిమేషన్ కోఆర్డినేటర్ రవికుమార్, శాంతి, సావిత్రి, హాఫిజ్, శివకృష్ణ రెడ్డి, దినేష్, విధ్యానంద్ ఇతర విభాగ అధ్యాపకులు, అధ్యపకేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతులు ఆధునిక వ్యవసాయంపై దృష్టి సాధించాలి

ఎస్‌బివి ఆర్ కళాశాల విద్యార్థులు సాంకేతిక ప్రదర్శన

విశాలాంధ్ర- వల్లూరు : రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులు పాటిస్తూ లాభసాటి పంటలను పండించుకోవాలని జిల్లా ఏరువాక కేంద్రం డాక్టర్ టి.మురళీకృష్ణ , కృషి విజ్ఞాన కేంద్రం డాక్టర్ ఏ.వీరయ్య సూచించారు. శనివారం మండల కేంద్రంలోని తప్పెట్ల గ్రామంలో ఎస్‌బివి ఆర్ కళాశాల విద్యార్థులు ఏర్పాటు చేసిన రైతు సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఆర్ఎస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి.చంద్రిక, విస్తరణ శాస్త్రవేత్త ఎస్.రామలక్ష్మి దేవి, మండల వ్యవసాయ అధికారిని సాయి జ్యోతి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్‌బివి ఆర్ కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన వివిధ రకాల పంటల విత్తనాలు, పంటల సాగు ,దిగుబడి అనేక ఆధునిక వ్యవసాయ పద్ధతులను పరిశీలించారు. ఎస్ బి.వి ఆర్ విద్యార్థులు గ్రామంలో మూడు నెలల నుంచి ఉంటూ విద్యార్థులు నేర్చుకున్న పలు విషయాల గురించి రైతులకు వివరించారు. అదేవిధంగా వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు పంటలపై అవగాహన కల్పించారు.

బిందు సేద్యం పరికరాలకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-లింగాల: బిందు సేద్యం పరికరాల కోసం దరఖాస్తులను ఆహ్వానించనున్నట్లు ఏపీఎమ్ఐపి పీడీ రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. లింగాల మండలం పెద్దకుడాల, కోమన్నూతల, లింగాల గ్రామాలలో శనివారం ఆయన క్షేత్రస్థాయికి వెళ్లి బిందు సేద్యం కోసం దరఖాస్తు చేసుకున్న రైతుల పంట పొలాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయితీపై ప్రభుత్వం బిందు పరికరాలను అందిస్తుందని, దరఖాస్తు చేసుకోని రైతులు ఉంటే అటువంటి వారు ఆయా గ్రామాల రైతుభరోసా కేంద్రాలకు వెళ్లి బిందు సేద్యం పరికరాలను దరఖాస్తు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏపీఎమ్ఐపి అధికారులు, రైతులు పాల్గొన్నారు.

జగనన్న పక్కా గృహాలను వేగవంతం చేయాలి:ఎంపిపి

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని గ్రామాలలో ఉన్న సచివాలయంలో రైతుభరోసా కేంద్రాలు, జగనన్నా సంపూర్ణ గృహాలు కాలనీలకు మౌలిక సదుపాయాలు, వైఎస్సార్ విలేజ్ క్లీనిక్ సెంటర్‌లను ఏర్పాటుచేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిందని మండల అధ్యక్షులు వీరనారాయణ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయం వద్ద మండల స్థాయి అధికారులతో సమావేశాన్ని ఏర్పాటుచేశారు. ఈ సమావేశానికి మండల అభివృద్ధి అధికారి వెంగమునిరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సంధర్భంగా ఎంపీపీ వీరనారాయణ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నిరుపేదలకు జగనన్నా సంపూర్ణ గృహాలు వేగవంతంగా జరిగే విధంగా ఆ కాలనీలలో కరెంట్ సమస్యలు, త్రాగునీటి సమస్యలు లేకుండా ఆ శాఖల అధికారులు దృష్టి పెట్టాలని అన్నారు. అదేవిధంగా ఎక్కువ గ్రామాలలో కరెంట్ సమస్యలు, నీటి సమస్యలు వస్తున్నాయని జగనన్నా కాలనీలలో సమస్యలు, నీటి సమస్యలు వస్తున్నాయని ఏ సమస్యలేకుండా అధికారులు చూడాలన్నారు. అదేవిధంగా గ్రామాలలో వైఎస్సార్ విలేజ్ క్లీనిక్‌పై ఆ శాఖ అధికారులు దృష్టి పెట్టారు. అదేవిధంగా సీసీ రోడ్లు, పాఠశాల భవణాలు, పాఠశాల కాంపౌండ్ వాల్ బిల్లులపై అధికారుల ద్వారా చర్చించారు. నాడు-నేడు రెండో విడత పనులు వేగంగా జరిగేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో శాఖల వారీగా అధికారులు చర్చించారు. ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్డి జాన్‌కెనడి, పంచాయతీ రాజ్ శాఖ ఏఈ ప్రతాప్‌రావు, అర్‌డబ్ల్యూఎస్ ఏఈ జగదీష్, వైద్యాధికారులు ఝాన్సి, ఉపాధి ఏపీఓ వసంతకుమార్ తదితరులు పాల్గొన్నారు.

యుద్ధ ప్రాతిపదిక డైవర్షన్ రోడ్డు పనులు

విశాలాంధ్ర-జమ్మలమడుగు : మైలవరం జలాశయం నుండి పెన్నా నదికి నీటి విడుదల గత 54 రోజులుగా ఎడతెరిపి లేకుండా ప్రవహించిన వల్ల జమ్మలమడుగు ముద్దనూరులోని డైవర్షన్ రోడ్డు కొట్టుకుపోయిన విషయం తెలిసిందే అనంతపురం జిల్లాలో కురిసిన భారీ వర్షాలకు పెద్ద ఎత్తున వచ్చిన నీటిని మైలవరం జలాశయానికి, మైలవరం జలాశయం నుండి పెన్నా నదికి విడుదల చేశారు. దీంతో పెన్నా నదికి దక్షిణాన ఉన్న 16 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. అయితే శుక్రవారం నుండి పెన్నా నదికి నీటి విడుదల నిలిపివేయడంతో జమ్మలమడుగు శాసనసభ్యులు డాక్టర్ ములె సుధీర్ రెడ్డి చొరవతో డైవర్షన్ రోడ్డు పనులను అధికారులు వేగవంతంగా నిర్వహించారు. శనివారం సాయంత్రానికి అప్రోచ్ రోడ్ నిర్మాణం పూర్తయి రాకపోకలు ప్రారంభమయ్యాయి.

రిజర్వాయర్ల పనులకు రూ.212.89కోట్లు:ఎమ్మెల్యే సుధీర్

పిల్ల కాలువల ఏర్పాటుకు గ్రీన్‌సిగ్నల్ -35వేల ఎకరాల ఆయకట్టుకు నీరు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : జిల్లాలోని జమ్మలమడుగు, కమలాపురం అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని వామికొండ, సర్వరాయసాగర్ రిజర్వాయర్లకు సంబంధించి పిల్ల కాలువల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు పరిపాలన అనుమతులు మంజూరయ్యాయి. కాగా గాలేరు-నగరి సుజల స్రవంతి పథకం తొలి దశలో రెండో ప్యాకేజీలో వామికొండ (1.6టీఎంసీలు) సర్వరాయసాగర్ (3.06టీఎంసీలు) చేపట్టిన సంగతి తెలిసిందే. అప్పట్లో వరుసగా 10వేలు, 25వేల ఎకరాలకు నీరందించాలని నిర్ణయించారు. నిజానికి 2009 నాటికే సర్వరాయ సాగర్, వామికొండ రిజర్వాయర్లు దాదాపు పూర్తయ్యాయి. రివిట్‌మెంట్ పనులు మాత్రమే కొంత భాగంమిగిలిపోయాయి. ఫలితంగా వామికొండ రిజర్వాయర్‌లో 0.71 సర్వరాయసాగర్‌లో 1 టీఎంసీ నీటిని మాత్రమే నిల్వ చేసే అవకాశం లభించింది. అనుకున్న మేరకు నీరునిల్వ ఉంచేందుకు అవకాశం లేకుండా పోయింది. సర్వరాయసాగర్ కింద 25వేల ఎకరాలకు నీరందించడం వామికొండ కింద 10వేల ఎకరాలకు నీరందించేందుకు వీలుగా పిల్లకాలువల పనులు చేయాల్సి ఉంది. కాలువల తవ్వకానికి 796.7 ఎకరాల భూమిని సేకరించాల్సి ఉంది. సేకరణకు రూ.40కోట్ల మేర వ్యయం అవుతుందని అధికారులు అంచనా వేశారు. తాజాగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు భూమిని సేకరించి పిల్ల కాలువల పనులను త్వరితగతిన పూర్తి చేయనున్నారు. తద్వారా ఆయకట్టుకు నీరందే అవకాశాలు కనిపిస్తున్నాయి.ఇదిలా ఉండగా జమ్మలమడుగు ఎమ్మెల్యే డా.మూలె సుధీర్‌రెడ్డి గతంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఇచ్చిన వినతిపత్రంలో ఈ రిజర్వాయర్ల అసంపూర్తి పనుల పూర్తికి చర్యలు తీసుకోవాలని కోరిన నేపథ్యంలో మార్గం సుగుమం అయిందని ఈ ప్రాంత రైతులు వ్యాఖ్యానిస్తున్నారు.

మహిళా సాధికారతకు పెద్ద పీట: అంజాద్ బాషా

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో మహిళా సాధికారతకు పెద్ద పీఠ వేసి ప్రతి గడప గడపకువెళ్లి సంక్షేమ పథకాలను అందించడం జరుగుతోందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ అన్నారు. శనివారం నగరంలోని 14 వ డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ కె.బాబు ఆధ్వర్యంలో ప్రకాష్ నగర్ సచివాలయం-1 పరిధిలోని ప్రకాష్ నగర్, ఎన్టీఆర్ నగర్, చంద్ర మౌళి నగర్ లలోని పలు ప్రాంతాలలో పర్యటించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి స్థానిక కార్పొరేటర్, నాయకులు, అధికారులతో కలిసి ఆయా వీధుల్లో నివాసాలన్నింటినీ తిరిగారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ప్రభుత్వ పథకాల లబ్దిదారులతో నేరుగా మాట్లాడారు. పథకాల లబ్ధి సమాచారంతో కూడిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సంతకం చేసిన బుక్ లెట్‌ను అందజేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందుతున్నవారు ప్రభుత్వ పాలనపై సంతృప్తి వ్యక్తం చేయగా పలువురు తమ సమస్యలను అంజాద్ బాషా దృష్టికి తీసుకురాగా వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు రెఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో 14 వ డివిజన్ కార్పొరేటర్ కె. బాబు, డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ రమణా రెడ్డి, వైకాపా నాయకులు సుబాహాన్ బాషా, నారపురెడ్డి సుబ్బారెడ్డి, షేక్ మహమ్మద్ షఫీ, వైకాపా నాయకురాళ్లు, వివిధ కార్పొరేషన్ ల చైర్మన్ లు, డైరెక్టర్లు, ఇతర నగర కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చైర్‌పర్సన్ ఆధ్వర్యంలో మున్సిపల్ సమావేశం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మున్సిపల్ చైర్మెన్ బీమునిపల్లె లక్ష్మిదేవి ఆధ్వర్యంలో మున్సిపల్ సాధారణ సమావేశం జరిగింది. మున్సిపల్ చైర్మెన్ ఛాంబర్‌లో జరిగిన సాధారణ సమావేశంలో వైస్‌చైర్మెన్ బంగారురెడ్డి మాట్లాడుతూ పట్టణ నడిబొడ్డున గల శివాలయం కూడలి నందు జాతీయ జెండాను ఏర్పాటుచేసే క్రమంలో 100అడుగల ఎత్తు గల స్థబం ఏర్పాటుచేయడం ప్రొద్దుటూరుకే గర్వకారణం అని, అయితే ఆగస్టు 15కే ఏర్పాటు కావాల్సిందని, జనవరి 26వ తేదికల్లా పూర్తిచేసి జెండాను ఆవిష్కరించేందుకు చర్యలను త్వరితగతిన అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పూర్తిచేయాలన్నారు. ప్రత్యేక అజెండాలో నూతన కూరగాయల మార్కెట్టు ఏర్పాటు విశయంపై ఇచ్చిన అంశం పట్ల సదరు కాంట్రాక్టరుతో మాట్లాడి నాణ్యతగా అత్యంత ఆధునీకరణంగా మార్కెట్టును నిర్మిస్తామని వైస్‌చైర్మెన్ సభలో పేర్కొన్నారు. కౌన్సిలర్ వరికూటి ఓబుల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రొద్దుటూరు అభివృద్ధికి రూ.520కోట్లు మంజూరు చేసిన ముఖ్యమంత్రికి రుణపడి ఉండాలని ఆ నిధులతో ప్రొద్దుటూరును ఎంతో అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తామన్నారు. కౌన్సిలర్ శివజ్యోతి మాట్లాడుతూ తన వార్డులో 2సంవత్సరాల క్రితం కల్వర్టు నిర్మాణానికి టెండర్ దక్కించుకున్న గుత్తేదారు ఇంతవరకు పనిని ప్రారంభించలేదని కొత్తగా టెండర్ పిలిచి పనులు చేపట్టాలని సభలో సూచించారు. వినాయక నగర్ ఎంట్రెన్స్‌లో కూడ కల్వర్టు నిర్మాణం చేపట్టాలని కోరారు. అనంతరం అజెండాలోని అంశాలన్నింటిని ఏకగ్రీవంగా ఆమోదించారు.

జగనన్న ఇంటి నిర్మాణాలు పూర్తి చేయాలి

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : నగరంలోని 28, 29, 31 డివిజన్లో ఇంటి స్థలాలకు అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారులు జగనన్న ఇంటి నిర్మాణాలు పూర్తి చేయాలని డిప్యూటీ కమిషనర్ రమణారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం కళాక్షేత్రం లో 28, 29, 31 డివిజన్లలో నిర్మాణ లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరు ఇంటి నిర్మాణాన్ని త్వరతగతిలో పూర్తి చేసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలలో జగనన్న కాలనీలలో ఇల్లు లేని లబ్ధిదారులకు ఇంటి స్థలం ఇచ్చి ఇల్లు త్వరితగతిన నిర్మించుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో 29వ డివిజన్ కార్పొరేటర్ హజమతుల్లా, 31వ డివిజన్ ఇంచార్జి డిష్ జిలాని, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

శివరాజ్ పాటిల్ వ్యాఖ్యలు క్షమార్హం కాదు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : శ్రీకృష్ణుడు భగవద్గీతలో జిహాదును బోధించాడని కేంద్ర మాజీ హోం మంత్రి శివరాజ్ పాటిల్ మాటలు క్షమించరానివని జిల్లా ధర్మజాగరణ ప్రముఖ్ యు.బాల రంగయ్య విలేకరులకు తెలియజేశారు. లౌకికవాద ముసుగు వేసుకున్న హిందూ రాజకీయ నాయకులు భారతీయ సంస్కృతికి సంబంధించిన గ్రంథాలపై, మహాపురుషులపై నోటికి వచ్చినట్లు దుర్వ్యాఖ్యలు చేస్తున్నారని, ఇది ఎంత మాత్రం క్షమించరాని విషయమని ఆయన అన్నారు. భగవద్గీతను చదవని వాళ్ళు, అర్థం చేసుకోలేని వాళ్ళు ఇలాంటి పిచ్చి వాగుడు వాగుతుంటారని అటువంటి వారికి సరైన సమయంలో, సరైన రీతిలో హిందూ సమాజం బుద్ధి చెబుతుందని ఆయన అన్నారు.

ఓబులాపురం పంచాయతీలో బాదుడే బాదుడు

విశాలాంధ్ర -ముద్దనూరు : ముద్దనూరు మండ లం ఓబుళపురం గ్రామపంచా యతీలో బాదుడే బాదుడు కార్యక్ర మాన్ని జమ్మల మడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చదిపిరాళ్ల భూపేష్ సుబ్బారామి రెడ్డి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో,రాష్ట్ర కార్యదర్శి జాంబాపురం రమణారెడ్డి, ముద్దనూరు మండల అధ్యక్షుడు శివరామిరెడ్డి, కొండాపురం మండల అధ్యక్షుడు గండ్లూరు నాగేశ్వర్ రెడ్డి, ముద్దు నూరు, ఓబుళపురం గ్రామ నాయకులు మోపూరు రామ సుబ్బారెడ్డి, మోపూరు రాజారెడ్డి,గుత్తి కృష్ణారెడ్డి, గుత్తి ప్రేమనాథ్ రెడ్డి, జయసింహా రెడ్డి, విష్ణువర్ధనరెడ్డి, ఎస్సీ కాలనీ పుల్లయ్య, కత్తి గంగరాజు, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు అవగాహన

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నగరపాలక సంస్థ కమిషనర్ జి. సూర్య సాయి ప్రవీణ్ చంద్ ఎర్రముక్కపల్లి రిటర్న్ మస్టర్ నందు పారిశుధ్య కార్మికులతో మాట్లాడారు. అందులో భాగంగా పారిశుధ్య కార్మికులకు కేటాయించిన ప్రాంతం నందు శుభ్రంగా ఉండే విధంగా, పరిశుద్ధ కార్మికులందరూ కూడా వారికి ఇచ్చిన దుస్తులు, గ్లౌజ్స్ ధరించవలసినదిగా తెలిపారు. ప్రజలకు తడి చెత్త, పొడి చెత్త యొక్క అవగాహన కల్పించి చెత్తను విడివిడిగా స్వీకరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కడప నగర అభివృద్ధిలో ప్రతి ఒక్కరు కృషి చేస్తే మరింత వేగవంతముగా కడప నగర అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు.

విద్యార్థుల సామర్థ్యం పెంచేందుకు శిక్షణా తరగతులు:ఎంఈవో

విశాలాంధ్ర-అట్లూరు : విద్యార్థుల సామర్థ్యం పెంచేందుకు సులభపద్ధతిలో పాఠాలు బోధించే విధంగా ఉపాధ్యాయులకు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు అట్లూరు ఎంఈవో విలియంరాజు అన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ 3, 4, 5 తరగతులు చదివే విద్యార్థులకు సులభపద్ధతిలో బోధించేలా టీచింగ్ అట్ రైట్ లెవల్ ప్రోగ్రామ్ ద్వారా ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్నామన్నారు. చదువులో వెనకబడ్డ విద్యార్థినీ విద్యార్థులకు సమగ్ర విద్యాబోధన వరంగా భావించి తరగతి గదుల్లో ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు సక్రమంగా విని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రీసోర్స్ పర్సన్ ఎం.శ్రీదేవి, మామిడిబాబు, సి.శ్రీదేవి, సీఆర్‌పీలు రమణారెడ్డి, పెంచలయ్య, ఎంఆర్‌సీ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇంటి వద్దకే వైద్యం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : మండలం రంగసముద్రం పంచాయితీలోని ఒకటవ సచివాలయం రెండవ సచివాలయం పరిధిలో జరిగిన ఫ్యామిలీ ఫిజీసియన్ కాన్సెప్ట్ హెల్త్ వెల్నెస్ సెంటర్లో టేకురుపేట ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వినోద్ కుమార్ 104 వైద్య అధికారులతో పాటు ఏఎన్ఎంలు నిర్మలమ్మ, అన్నపూర్ణమ్మ, సూపర్వైజర్ స్వామిరంగయ్య, ఐశ్వర్య, ఎంఎల్ఎస్ పి. ప్రియాంక, ఆశా వర్కర్లు రజినమ్మ, విజయలతో కలసి ప్రజలకు వైద్య సేవలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ 14రకాల డైగ్నోస్టిక్ పరీక్షలు, 67 రకాల మందులు అందుబాటులో ఉంటాయని. ప్రతి ఒక్క వ్యాధి గ్రస్తుడు ఈ కార్యక్రమం లో పాల్గొని ప్రభుత్వం కల్పించిన వైద్యం పొందాలని వారన్నారు. చిరువ్యాధులకు బీపి, షుగర్, గర్భిణీ స్త్రీలకు పరీక్షలు, బెడ్డెడ్ పేషంట్స్‌కు వైద్యపరీక్షలు వారి ఇంటి వద్దనే చేస్తారని, తగిన వైద్యం, ఆహార నియమాలను గురించి తెలియజేశారు. ఈ ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ నందు ఇంటిటికి వైద్యం అందుతుందన్నారు. గర్భవతులు రక్త పరీక్షలు చేయించుకొని రక్తం తక్కువ వున్నవారు ఐరన్ మాత్రలు తీసుకోవాలన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

రుణాలను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-మైదుకూరు : స్వయం సహాయక సంఘాల మహిళలు బ్యాంకుల నుంచి తీసుకునే రుణా లను సద్వినియోగం చేసుకోవాలని మెప్మా పీడీ రామ్మోహన్ రెడ్డి తెలిపారు. స్త్రీశక్తి భవనంలో నిర్వహించిన విజయ దుర్గ సమాఖ్య సర్వసభ్య సమావేశానికి ఆయన అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భం గా పీడీ మాట్లాడుతూ సంఘాలను బలోపేతం చేయడం ద్వారా మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా పయనిస్తారని తెలిపారు. బ్యాంకు రుణా లతో జీవనోపాధులను పెంచుకొని అభివృద్ధి చెందాలని చెప్పారు. సమావేశంలో టీఈ మహాలక్ష్మి, సీఓ సుబ్బరాయుడు పాల్గొన్నారు.

డీఎన్ఆర్‌కు ఘన నివాళి

విశాలాంధ్ర-రాజుపాళెం : రాష్ట్ర ఖాదీ బోర్డు మాజీ డైరెక్టరు, కొర్రపాడు వైఎస్సార్సీపీ నాయకుడు దొంతిరెడ్డి నారాయణరెడ్డి ఎనిమిదో వర్ధంతి కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ మేరకు ఆయన కుమారుడు, మార్కెట్ యార్డు ఇన్‌చార్జి చైర్మన్, వైఎస్ఆర్ సీపీ నాయకుడు దొంతిరెడ్డి సూర్యనారా యణరెడ్డి, కుటుంబసభ్యులు డీఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖరరెడ్డి, విజయభాస్కరరెడ్డి పాల్గొన్నారు.

కంపోస్టుయార్డు తనిఖీ

విశాలాంధ్ర -పులివెందుల టౌన్: పులివెందుల పరిధిలోని కంపోస్టుయార్డును శని వారం మున్సిపల్ కమి షనరు నరసింహారెడ్డి తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా అక్కడ కంపోస్టుయార్డులో పని విధానాన్ని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. తడిచెత్త, పొడిచెత్త, హానికర వ్యర్థపదార్థాలను వేరు చేసే ప్రక్రియను పరిశీలించారు.

17వ వార్డులో గడప గడప కార్యక్రమం

విశాలాంధ్ర- ప్రొద్దుటూరు: గడప గడపకు వైకాపా ప్రభుత్వం కార్యక్రమంలో 3వ రోజు 17వ వార్డు కౌన్సిలర్ చింతకుంట సరితా జయలింగారెడ్డి ఆధ్వర్యంలో శనివారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలు ఏవైనా ఉన్నాయా అని ఎమ్మెల్యే రాచమల్లు అడిగి తెలుసుకున్నారు. పేదల సంక్షేమానికి పెద్దపీట వేసి ముఖ్యమంత్రి పరిపాలన సాగిస్తున్నారన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీదే అన్నారు. అభివృద్ధి, సంక్షేమ ఫలాలు చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు విమర్శలు చేయడం తగదన్నారు. సంక్షేమ పథకాలను చూసి ప్రజలు రాబోవు ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ బి.లక్ష్మిదేవి, వైకాపా నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

అన్నదానం గొప్పది: చల్లా రాజగోపాల్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదని సీమాంధ్ర బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చల్లా రాజగోపాల్ పేర్కొన్నారు. శనివారం స్థానిక మైదుకూరు రోడ్డులోని అన్వర్‌హాల్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా చల్లా రాజగోపాల్ మాట్లాడుతూ ప్రతి నెల 4సార్లు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. పేదల ఆకలిని తీర్చే విశయంలో ముందుంటానని, ఈ కార్యక్రమం చేయడం తనకెంతో ఆనందదాయకంగా ఉందన్నారు. డబ్బు ఉన్న ప్రతి వ్యక్తి పేదలకు సహాయ సహకారాలు అందివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రామయ్య గౌడ్, రామచంద్రరాజు, గుర్రప్ప, శ్రీనివాసులు, వీరయ్య, రమేష్‌బాబు, సీతంపల్లి రమణ, రాఘవ, విజయ్, ఈశ్వర్‌రెడ్డి, ఏసునాధరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శిక్షణతో ఉపాధి అవకాశాలు

విశాలాంధ్ర- కడప వైవీయూ : శిక్షణ ఫలాలు సమాజంలోకి వెళ్లాక ఉపాధి అవకాశాలను కల్పించేలా ఉన్నాయని యోగివేమన విశ్వవిద్యాలయం ప్రధానాచార్యులు కె.కృష్ణా రెడ్డి అన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ కేంద్రము ఆధ్వర్యంలో 30 రోజులు ఉచిత మాస్టర్ సర్వీస్ 2.0 శిక్షణ వర్చువల్ క్లాసెస్ జరిగినవి. ఈ కోర్సు పూర్తి చేసిన వారికి యోగి వేమన విశ్వవిద్యాలయ పీజీ కళాశాల ప్రధాన అచార్యులు కె.కృష్ణా రెడ్డి సర్టిఫికెట్లు ప్రధానం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డేటా సైన్స్ అనేది డేటాతో వాస్తవ దృగ్విషయాలను అర్థం చేసుకోవడానికి మరియు విశ్లేషించడానికి గణంకాలు సంబంధిత పద్ధతులను ఏకీకృతం చేయడానికి ఉపయోగించే ఒక భావన అన్నారు. శిక్షణ ప్రయోజ నాలను వివరించారు. డేటా సైన్స్ అనేది కంప్యూటర్ సైన్స్ మరియు ఇన్ఫర్మేషన్ సైన్స్ కంటే భిన్నమైనదన్నారు. ఈ సందర్భంగా స్కిల్ డెవలప్మెంట్ సమన్వయకర్త శ్రీనివాసరావును అభినందించారు. ఈ కార్యక్రమంలోవైవీయు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ కోఆర్డినేటర్ కే శ్రీనివాసరావు, నరసింహులు, అధ్యాపకులు పి.సుశీల్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ ఫ్లెక్సీ బ్యానర్లు నిషేధం

విశాలాంధ్ర - కమలాపురం : రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్లాస్టిక్ ఫ్లెక్సీ బ్యానర్లు నిషేధం అని శనివారం కమలాపురం నగర పంచాయతీ కమిషనర్ రాజశేఖర్‌ఓ ప్రకటన తెలియజేస్తూ ఆంధ్రప్రదేశ్ గజిట్ నోటిఫికేషన్ లో నెంబర్. 1320 ప్రకారం నవంబర్ నెల ఒకటవ తేదీ నుండి ప్లాస్టిక్ బ్యానర్లు ఫ్లెక్సీలు ప్రింటింగ్ ప్రదర్శించడం నిషేధమని తెలిపారు. రాజకీయ పార్టీలకు సంబంధిత తో పాటు వ్యాపార కళాశాల పాఠశాల ప్రభుత్వ కార్యాలయాలతో ప్లాస్టిక్ ఫ్లెక్సీ బ్యానర్లు నిర్వహించరాదని తెలిపారు నవంబర్ 1 నాటికి ఫ్లెక్సీలు బ్యానర్లు దుకాణాల యజమానులు నిర్వహించిన ఎడల స్క్వేర్ మీటర్ ప్రకారం రూ. 100 జరిమానా విధిస్తూ చట్ట పరమైన శిక్షలు అమలు చేయబడునని తెలిపారు గుర్తుతెలియని వ్యక్తుల బ్యానర్లను నగర పంచాయతీ సిబ్బంది తొలగిస్తారని అందులో పేర్కొన్నారు.

విశాలాంధ్ర

అన్నమయ్య జిల్లా

పెట్రేగిపోతున్న మట్టి దందా: దళారులుగా మారిన జేసిబి యజమానులు - చోద్యం చూస్తున్న అధికారులు

విశాలాంధ్ర - సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండలంలో మట్టి మాఫియా పెట్రేగిపోతున్నారు.కొంతమంది జేసిబి యజమానులు దళారులుగా మారి మట్టి అక్రమ రవాణాకు ఓ రేటు ఫిక్స్ చేసి రెవెన్యూ శాఖలో కింది స్థాయి అధికారుల నుండి ముడుపులు అప్పజెపుతున్నట్లు జోరుగా విమర్శలు వస్తున్నాయి. ఇతర జిల్లాల నుండి వచ్చిన ఇటుక వ్యాపారస్తులను తమ ఆధీనంలో ఉంచుకోని మండల కేంద్రానికి సమీపంలోని గుట్టలను మాయం చేస్తున్నారు. సారవంతమైన మట్టిని బయట ప్రాంతాల నుండి వచ్చిన దళారులకు అక్రమంగా రవాణా చేస్తూ భారీగా వసూలు చేస్తున్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పేదవాడి సొంతింటి కల నెరవేర్చాలన్న లక్ష్యంతో జగనన్న కాలనీల పేరిట ఇంటి నిర్మాణాలను ప్రారంభించింది. అయితే జేసిబి యజమానులు కొంతమంది,ట్రాక్టర్ యజమానులు బయట ప్రాంతాల నుండి వచ్చిన వ్యాపారస్తులతో కుమ్మక్కై మట్టిని బట్టీలకు విక్రయించడం వలన మట్టి కొరత మండల కేంద్రంలో తీవ్రంగా ఉంది. సుండుపల్లె మండలం లో సామాన్యుడికి రెండు ట్రాక్టర్లు మట్టి దొరకదు కానీ ఇటుక దళారులకు, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు వేల ట్రిప్పులు తోలుకునేందుకు అనుమతులు వస్తుండటం గమనార్హం. రెవెన్యూ శాఖలో కింది స్థాయి నుండి పై స్థాయి వరకు ఓ రేటు కేటాయించినట్టు జోరుగా విమర్శలు వస్తున్నాయి.ఎవరైనా అధికారులను ఈ విధంగా అక్రమ రవాణా జరుగుతోందని చెబితే మాకు ఎటువంటి సంబంధం లేదని మేము అనుమతులు ఇవ్వలేదని హడావిడిగా కిందిస్థాయి సిబ్బందిని పంపి నామమాత్రంగా ఆపే ప్రయత్నాలు చేసి జేబులు నింపుకుంటున్నారు. ఒక్క ట్రాక్టర్ ఇటుక రేటు 17వేల నుండి 20వేల రూపాయల వరకు విక్రయిస్తున్నారు. ఇంత రేటు ఎందుకు విక్రయిస్తున్నారని సామాన్యులు ఇటుక బట్టి యజమానులకు అడిగితే మాకు ఒక ట్రాక్టర్ మట్టి వెయ్యి రూపాయల నుండి 1500 రూపాయల వరకు రేటు ఫిక్స్ చేసి జెసిబి, ట్రాక్టర్ల యజమానులు తోలుతున్నారని అందుకే ఇటుక రేటు పెంచుతున్నామని దళారులు బహిర్గతంగా చెబుతున్నారు. ఇటుక బట్టీల వ్యాపారస్తులను రేట్ల విషయంలో ఏ రోజు మండల అధికారులు అడిగింది లేదని గృహ నిర్మాణదారులు వాపోతున్నారు. మండలంలో ఎక్కడ కూడా ఇసుక బట్టి వ్యాపారులు, రియల్ ఎస్టేట్ కోసం మట్టి తోలుతున్న వారిని నామమాత్రంగా అడ్డుకొని వారి వద్ద

నుండి భారీగా భారీగా అనుమతుల పేరుట వసూలు చేస్తున్నారని విమర్శలు గుప్పుమంటున్నాయి.

తాసిల్దార్ వివరణ

బట్టి రవాణా, అనుమతులపై సుండుపల్లె తాసిల్దార్ మహబూబ్ చాంద్‌ను వివరణ కోరగా ఎటువంటి అనుమతులు ఇవ్వలేదని ఆమె స్పష్టం చేసింది. రెవెన్యూ సిబ్బందిని పంపించి ఆపివేస్తామని అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

మిట్స్ కళాశాలలో జగనన్న క్రీడా సంబరాల పోస్టర్ల ఆవిష్కరణ

విశాలాంధ్ర - కురబలకోట : రాష్ట్రవ్యాప్తంగా జగనన్న క్రీడా సంబరాలు పేరుతో ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా క్రీడా అధికారి సఫీ పేర్కొన్నారు. ఇందులో భాగంగా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ పథకాల గురించి తెలియజేశారు.శనివారం మిట్స్ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్,ఫిజికల్ డైరెక్టర్ దామోదరన్ మరియు అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్ కె.మంజువిక్రమ్ లు జగనన్న క్రీడా సంబరాలు పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ మాట్లాడుతూ జగనన్న క్రీడా సంబరాలలో కబడ్డీ,వాలీబాల్, బ్యాడ్మింటన్,క్రికెట్ పోటీలను తొలుత నియోజకవర్గ,జిల్లా,జోన్ స్థాయిలో జరుగుతాయని,డిసెంబర్ 20,21 తేదీల్లో రాష్ట్ర స్థాయి పోటీలు ఉంటాయన్నారు.విజేతలకు రూ.50 లక్షల విలువైన బహుమతులు అందజేస్తారని,విద్యార్థులు ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ దామోదరన్ మరియు అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్ కె.మంజువిక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న క్రీడాసంబరాల లోగో ఆవిష్కరణ

విశాలాంధ్ర - మదనపల్లె : మదనపల్లె మండలం,కోళ్లబైలు పంచాయతీ,అమ్మచెరువు మిట్ట నందు గల వెలుగు ప్రత్యేక పాఠశాలకు మరియు వృద్ధాశ్రమానికి నేషనల్ యూనిటీ డే సెలబ్రేషన్ లో భాగంగా అన్నమయ్య జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ శ్రీ షేక్ షఫి విచ్చేశారు.నేషనల్ యూనిటీ డే సెలబ్రేషన్లలో భాగంగా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అక్టోబరు 28 నుండి 31వ తేది వరకు అన్నమయ్య జిల్లా స్పోర్ట్స్ అథారిటీ నేషనల్ యూనిటీ డే ను సెలబ్రేట్ చేస్తుంది.దీనిలో భాగంగా అన్నమయ్య జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ షేక్ షఫి విచ్చేసి,మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న విద్యా కానుక,విద్యాదీవెన, అమ్మఒడి లాంటి ఎన్నో పథకాలు ప్రారంభించారు. అనంతరం వెలుగు సెక్రటరీ యం.ఉదయ్ మోహన్ రెడ్డి,అన్నమయ్య జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ షేక్ షఫిని శాలువాతో సత్కరించి,మొమెంటోను అందజేశారు.ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ షేక్ షఫి,వెలుగు సెక్రటరీ యం.ఉదయ్ మోహన్ రెడ్డి,వెలుగు కన్వీనర్ ఆర్.భాగ్యలక్ష్మి,వెలుగు ప్రిన్సిపాల్ పి.లీనాకుమారి,సోషల్ వర్కర్ యం.గీత,వెలుగు సిబ్బంది మరియు చిన్నారులు పాల్గొన్నారు.

ప్రతిభ ఉంటే ఏదైనా సాధించవచ్చు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : విద్యార్థిని విద్యార్థులలో ప్రతిభ ఉంటే ఏదైనా సాధించవచ్చని సిల్వర్ బెల్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ ఎంవి కుమార్ పేర్కొన్నారు. శనివారం తమ ఛాంబర్ వద్ద పాత్రికేయులు సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయిలో జరిగిన ఎస్జిఎఫ్ఐ క్రీడాపోటీలలో అండర్ 17 విభాగంలో సిల్వర్ బెల్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు శోడిశెట్టి పవిత్ర, షేక్ రబియా బాసరి బ్యాట్మంన్ (షెటిల్) పోటీలలో అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించి జిల్లా స్థాయికి ఎంపికయ్యారన్నారు. ప్రతిభకు పేదరికం అడ్డంకి కాదన్నారు.ఏదైన సాధించాలనే దృఢ సంకల్పం ఉంటే తప్పకుండా విజయం సాధిస్తారన్నారు. దేశకీర్తి ప్రతిష్టలను పెంచడంలో క్రీడలలో మంచి ప్రతిభ కనబరిచే క్రీడాకారులు కీలక పాత్ర పోషిస్తున్నారున్నారు. జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థినిలను కరస్పాండెంట్ ఎంవి కుమార్, హెచ్ఎం లక్కాకుల రాహుల్, వ్యాయామ ఉపాధ్యాయులు దిలీప్ కుమార్ తదితరులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా విశ్వనాథరెడ్డి 3న ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర - రామాపురం : లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నవంబర్ మూడవ తేదీన కర్ణపు విశ్వనాథరెడ్డి ప్రమాణ స్వీకారం చేయబడుతున్నట్లు మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ గడికోట జనార్దన్ రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ విశ్వనాథ రెడ్డి మోహన్ రెడ్డి కుటుంబంతో అత్యంత సన్నిహితంగా ఉండేవాడని అన్నారు. పార్టీకి ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా మోహన్ రెడ్డి ఆశీస్సులతో శ్రీకాంత్ రెడ్డి సహకారంతో నేడు మార్కెట్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేయడం సంతోషదాయకం అన్నారు రైతు కుటుంబంలో పుట్టిన విశ్వనాథరెడ్డి రైతుల సమస్యలు పరిష్కారంలో కృషి చేస్తారని అన్నారు విశ్వనాథరెడ్డి పార్టీ పార్టీకి సేవ చేసి మరిన్ని పదవులు పదవులను అలంకరించాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ కర్ణపు విశ్వనాథ్ రెడ్డి జడ్పిటిసి మాసన వెంకటరమణ వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన విభాగం జనరల్ సెక్రెటరీ సూరం వెంకటసుబ్బారెడ్డి సర్పంచ్ అయోధ్య పురం నాగభూషణ్ రెడ్డి కసిరెడ్డిపల్లి ఉప సర్పంచ్ మామిళ్ళ శివయ్య భక్తవత్సల రెడ్డి తదితరులు ఉన్నారు.

ఘనంగా టీడీపీ నాయకులు బాబురెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ అధికార ప్రతినిధి పురుషోత్తం రెడ్డి (బాబురెడ్డి) జన్మదిన వేడుకలు పట్టణంలోని పంచాయతీ కార్యాలయం ఎదురుగా ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజంపేట పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి స్పోట్స్ మల్లి, పీలేరు నియోజకవర్గ మహిళా ఉపాధ్యక్షురాలు సాధనా రెడ్డి భాష, మాజీ జడ్పీటీసీ మల్లెల రెడ్డి బాష, పీలేరు మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మీకర, పట్టణ అధ్యక్షులు సురేష్ కుమార్ రెడ్డి,(కంచి సూరి)పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలోప్రతి కార్యక్రమానికి ముందు ఉండి కార్యక్రమాలు విజయవంతం చేస్తూ,తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ ఇంచార్జ్ కిషోర్ కుమార్ రెడ్డికు చేదోడుగా సహాయ సహకారాలు అందిస్తూ నాయకులకు, కార్యకర్తలు కు అండగా ఉన్నారని అన్నారు.ఆయన ఇలాంటి పుట్టిన రోజులు ఎన్నో జరుపుకోవాలని,తెలుగుదేశం పార్టీలో మరిన్ని పదవులు చేపట్టాలని అన్నారు.అనంతరం బాబురెడ్డి పుట్టినరోజు వేడుకల సందర్భంగా పేదలకుఅన్నదాన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో టీడీపీ రాజంపేట పార్లమెంట్ మహిళా కార్యదర్శులు, పీలేరు మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

విధులను సక్రమంగా నిర్వహించాలి:ఎమ్మెల్యే చింతల

విశాలాంధ్ర - వాల్మీకిపురం: అంగన్వాడి కేంద్రాలలో పనిచేస్తున్న కార్యకర్తలు, సహాయకులు విధులను సక్రమంగా నిర్వహించాలని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. వాల్మీకిపురం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో నూతనంగా నియమితులైన ఇద్దరు అంగన్వాడి కార్యకర్తలు , పదిమంది సహాయకులకు శనివారం ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పౌష్టికాహారం ఆవశ్యకత, ప్రాధాన్యత, బాలింతలు, గర్భిణులు అనుసరించాల్సిన ఆరోగ్య సూత్రాల గురించి అవగాహన కల్పించాలన్నారు. నూతనంగా నియమితులైన అంగన్వాడీ సిబ్బంది ఆయా కేంద్రాల్లో మెరుగైన సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ భారతి , సూపర్వైజర్లు పాల్గొన్నారు.

కొనసాగిన గడప గడపకు మన ప్రభుత్వం:ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజకవర్గం పెనగలూరు మండలంలోని ముద్రపల్లి గ్రామ సచివాలయం పరిధిలో శనివారం సర్పంచ్ ఎలమంచి శివయ్యనాయుడు అధ్వర్యంలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిపాలన విధానంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పెనుమార్పులు తెచ్చారని కొనియాడారు.పేదల సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు.ఎమ్మెల్యే, స్కిల్ డెవలప్మెంట్ చైర్మన్ కొండూరు అజయ్ రెడ్డి ఇంటింటికి వెళ్లి అప్యాయంగా పలకరించి పథకాల బుక్ లెట్ అందజేసి జగనన్న పథకాలు అందాయా లేదా అని లబ్ధిదారులతో మాట్లాడి తెలుసుకున్నారు.జోరు వర్షంలో తడుస్తూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని కొనసాగించారు.తాహశీల్దారు శ్రీధరరావు, ఎంపిడిఓ వరప్రసాద్, సిఐ పుల్లయ్య, ఎస్ఐ చెన్నకేశవ, మండల కన్వీనర్ చక్రపాణి, పిఆర్ ఏఇ గంగులయ్య, ఎపిఎం నిరంజన్ గౌడ్, ఆర్డబ్ల్యూఎస్ ఏఇ ఆర్.వెంకటరమణ, వైసిపి నాయకులు శ్రీనివాసులురెడ్డి, సానారెడ్డి, రవినాయుడు, హరీష్ నాయుడు, సర్పంచులు, ఎంపిటిసి లు, గ్రామసచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాల లబ్ధి: ఎమ్మెల్యే నవాజ్ బాషా

విశాలాంధ్ర - మదనపల్లె రూరల్ : అర్హులందరికీ సంక్షేమ పథకాల లబ్ధి చేకూరుతున్నట్లు మదనపల్లి ఎమ్మెల్యే నవాజ్ బాషా పేర్కొన్నారు.శనివారం పట్టణంలోని 19వ వార్డు నందు నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు.ముందుగా వార్డు కౌన్సిలర్ బి.ఏ.ఖాజా ఎమ్మెల్యేకి దుస్సాలవా,పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. ఇందులో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి వారికి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంకల్ప యాత్ర సందర్భంగా ప్రజల కష్టాలను ప్రత్యక్షంగా తిలకించిన ముఖ్యమంత్రి జగన్ వారి కోసం నవరత్నాలు అనే సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని, వాటిని కుల,మత, రాజకీయాలకతీతంగా అందజేస్తున్నారని కొనియాడారు. ఇటీవల ముస్లిం మైనార్టీల కోసం దుల్హన్ పథకం ద్వారా అందజేసే నగదును పెంచడం జరిగిందన్నారు.ఇక మదనపల్లి పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని, మౌలిక సదుపాయాల కల్పనకు కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నామని పేర్కొన్నారు.పట్టణ ప్రజలకు ఏ సమస్య వచ్చినా సత్వర పరిష్కారానికి వార్డు సచివాలయాలు దోహదపడుతున్నాయన్నారు. సచివాలయ వ్యవస్థ దేశానికి ఆదర్శమని కితాబునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నూర్ ఆజామ్,మున్సిపల్ రెండో వైస్ చైర్మన్ జింక వెంకటా చలపతి,కౌన్సిలర్లు బి.ఏ.ఖాజా, వెంకట శివారెడ్డి,ఎస్.వి.రమణ, రామిశెట్టి శివయ్య,శ్రీనివాసులు, రేణుక,వైఎస్ఆర్సిపి నాయకులు బండి మనోహర్,కో-ఆప్షన్ సభ్యురాలు శారద రెడ్డి,వార్డు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన గీతాల

విశాలాంధ్ర -నందలూరు: మండలంలోని నల్లతిమ్మాపల్లె సర్పంచ్ గీతాల నరసింహా రెడ్డి అటవీ, విద్యుత్, మైనింగ్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డిని శనివారం తిరుపతిలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయితీతో పాటు మండలంలోని పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. దీనిపై మంత్రి రామచంద్రా రెడ్డి సానుకూలంగా స్పందించి వెంటనే పరిష్కరిస్తామని హామీ యిచ్చినట్లు తెలిపారు.

విద్యా బోధన శిక్షణా కార్యక్రమం

విశాలాంధ్ర-చిట్వేలి : రాష్ట్ర విద్యా శాఖ ఆదేశాల మేరకు ప్రాథమిక విద్యాస్థాయిలో 3, 4, 5 తరగతులను బోధించే ఉపాధ్యాయలకు మొదటి దశ గా నాలుగు రోజుల పాటు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. శిక్షణా కోర్స్ డైరెక్టర్ గా విద్యా శాక అధికారి మహేశ్వర రావు కో డైరెక్టర్ గా కృష్ణమూర్తి తెలిపారు. కరోనా కాలం లో విద్యార్థుల స్థాయి వెనుక బడి ఉండడం వల్ల ప్రస్తుతం ఉన్న విద్యార్థుల స్థాయి కి తగినట్లు బోధించి తెలివైన విద్యార్థుల స్థాయి కి తీసుకు రావాలనే ఉద్దేశం తో ప్రభుత్వం ఈ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలుగు గణితం లలో విద్యార్థులకు సరైన అవసరమైన బోధనా పద్ధతులను మెలకువలను ఈ శిక్షణా ద్వారా ఉపాధ్యాయులు తెలుసుకొని విద్యార్థులకు అర్థము అయ్యే విధంగా బోధించి సరైన ఫలితాలను వచ్చేలా చర్యలు తీసుకోవాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ పక్రుద్దిన్ బాలాజీ చెన్నకేశవలు శిక్షకులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు రిసోర్స్ పర్సన్ లు పాల్గొన్నారు.

ఘనంగా నాగల చవితి పూజలు

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : కార్తీక్ మాసం పురస్కరించుకొని నాగుల చవితి పండగ శనివారం మహిళలు నాగదేవతలకు పూజలు నిర్వహించారు. నాగలక్ష్మి పాలాభిషేకం చేసి పిండి వంటలు గుగ్గిళ్లు, పాలు, పెరుగు నైవేద్యం సమర్పించారు. నాగులకు పూజలు నిర్వహించారు.

పౌరహక్కులపై ఎసీ, ఎస్టీలలో అవగాహన పెరగాలి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : భారత రాజ్యాంగం కల్పించిన హక్కులపై ఎస్సీ ఎస్టీలలో అవగాహన పెరగాలని డిప్యూటీ తాసిల్దారు డి అమరేశ్వరి పేర్కొన్నారు. పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా శనివారం కె.బుడుగుంటపల్లి గ్రామపంచాయితీ పరిధిలోని కన్నెగుంట ఎస్టీ కాలనీలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ లకు అన్యాయం జరిగితే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. సిఐ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీలకు అన్యాయం జరిగితే పోలీసు అధికారుల దృష్టికి తీసుకు రావాలన్నారు. కులవివక్షత ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జెడ్పీటిసి రత్నమ్మ మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులపై ఎస్సీ ఎస్టీలలో చైతన్యం రావాలన్నారు. హక్కులపైన చాలా మందికి అవగాహన లేక నష్టపోతు న్నారన్నారు. ఎస్ఐ మోహన్ కుమార్ గౌడ్, ఆర్ఐ మానస, స్థానిక గిరిజనులు తదితరులు అవగాహన సదస్సులో పాల్గొన్నారు.

కోర్టు తీర్పు వచ్చిన తరువాత నియామకాలు జరపాలి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : అంగన్ వాడి సూపర్వైజర్స్ నియమిస్తున్నామని ప్రభుత్వం ప్రకటన చేయడం తగదని మెరిట్ సూపర్ వైజర్లు రమణమ్మ, సురేఖ రాణి, శంకరమ్మ, సునీతమ్మ, సుశీల, సుజాత తదితరులు పేర్కొన్నారు. శనివారం ఐసిడిఎస్ ప్రధాన కార్యాలయంలో సిడిపిఓ రాజేశ్వరికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాత్కాలిక సూపర్ వైజర్ల నియామకాన్ని వ్యతిరేకించారు. కోర్టు జడ్జిమెంట్ వచ్చిన తర్వాత ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడి సూపర్ వైజర్లు రాత పరీక్షలో అక్రమాలు జరిగాయని అనేక మంది కోర్టుకు వెళ్లడం జరిగిందన్నారు. నియామకాలు జరిపితే రాతపరీక్ష లో మెరిట్ వచ్చిన వారికి తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. దయ చేసి నియామకాలను వాయిదా వేయాలని కోరారు.

నవంబర్ 1న లక్కిరెడ్డిపల్లెకు జాయింట్ కలెక్టర్ రాక

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : విస్తరణలో భాగంగా రోడ్డు ఇరుపక్కల ఇళ్లు, స్థలాలు కోల్పోతున్న వారి సమస్యల పరిష్కారం కోసం నవంబర్ ఒకటో తేదీన అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ తమిం అన్సరియ లక్కిరెడ్డిపల్లికు వస్తున్నట్లు తాహసీల్దార్ నాగప్రసన్నలక్ష్మి తెలియజేశారు. రాయచోటి- వేంపల్లి జాతీయ రహదారి ఇరుపక్కల ఇల్లు స్థలాలు కోల్పోయేవారు తమ ఆధారాలతో మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయములో సమావేశం ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

జగనన్న కాలనీలో బోర్ వెల్ ప్రారంభం

విశాలాంధ్ర-గాలివీడు : మండల కేంద్రంలోని అరవీటివాండ్ల పల్లె వైఎస్సార్ జగనన్న లేఅవుట్‌లో ఏర్పాటు చేసిన బోర్‌వెల్‌ను ఎంపిడిఓ శేఖర్ నాయక్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరవీటివాండ్ల పల్లె లే అవుట్ ఎంపిక చేసిన జగనన్న కాలనీలో ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి సహాయ సహకారంతో స్థానిక ప్రజాప్రతినిధులు కృషి, గృహ నిర్మాణ పథకం ద్వారా ప్రతి ఒక్కరూ ఇల్లునిర్మించుకునే విధంగా అందుబాటులో నీటి సరఫరా, విద్యుత్తు సరఫరాతో పాటు ఇతర సదుపాయాలు ఏర్పాటు చేశామన్నారు.

మధ్యాహ్న భోజనంలో నాణ్యత లేకపోతే చర్యలు

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : పాఠశాలల్లో పిల్లలకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకంలో వంటలు నాణ్యత లేకపోతే చర్యలు తప్పవని ఎండిఎం ఏడి నరసింహులు పేర్కొన్నారు. శనివారం లక్కిరెడ్డి పల్లె మధ్యాహ్న భోజన పథకం ఆయన పరిశీలించారు. సందర్భంగా ప్రభుత్వం అందిస్తున్న మెనూ ప్రకారం పిల్లలకు మంచి నాణ్యమైన భోజనాన్ని వడ్డించాలన్నారు. గుడ్డు, చిక్కిలు పిల్లలకు ఖచ్చితంగా అందించాలన్నారు. పాఠశాలల్లో వంట ఏజెన్సీలు సక్రమంగా మెనూ పాటించకపోయిన చర్యలు తప్పమన్నారు. మధ్యాహ్నం సమయంలో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మెనూ ప్రకారం వడ్డించారా లేదా అన్న విషయంపై ఖచ్చితంగా పరిశీలించాలన్నారు. ఆకుకూరలు, సాంబారు, పప్పు, కుర్మా, స్వీట్ పొంగల్ కచ్చితంగా పిల్లలకు అందించాలన్నారు. ఏ ఒక్కటి తక్కువ చేసిన ఏజెన్సీ పై ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ చక్రనాయక్, సీఎంఓ కరుణాకర్, సిబ్బంది సునీల్ కుమార్, హెచ్ఎం వెంకటేశ్వర్లు, పురుషోత్తమ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తైక్వాండోలో విజ్ డమ్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ఈనెల 16, 17 తారీకులలో బెంగళూరులో హెురాహెురీగా జరిగిన జాతీయస్థాయి తైక్వాండో పోటీలలో అత్యంత ప్రతిభను కనుభరిచి రెండో స్థానం సాధించి, రెండు వెండి పథకాలు సాధించారని విజడమ్ కరస్పాండెంట్ డాక్టర్ టి. ప్రదీప్ పేర్కొన్నారు. జాతీయ స్థాయిలో వెండి పథకాలు సాధించిన విద్యార్థులు పి. మాన్వి జి.శ్యామ్ శ్రీమాన్‌లను కరస్పాండెంట్ డాక్టర్ టి. ప్రదీప్, అడ్మిన్ డైరెక్టర్ టి. మదన్ మోహన్, వ్యాయామ ఉపాధ్యాయులు ఎస్ షబ్బీర్, కె. శివకుమారి, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

అనారోగ్యంతో టిడిపి సీనియర్ నాయకుడు మృతి
- సంతాపం తెలిపిన పార్టీ నాయకులు,కార్యకర్తలు



విశాలాంధ్ర - రామసముద్రం : తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు రామ్మూర్తి రాజు శనివారం మృతిచెందారు. మండలంలోని అరికెల గ్రామపంచాయతీ ఎంపీటీసీగా ఆయన ప్రజలకు సేవలు అందించారు.ఏడాది నుండి అనారోగ్యంతో ఇంటిలోనే విశ్రాంతి తీసుకుంటున్నారు. ఆయన స్వగ్రామమైన మానేవారి పల్లి గ్రామంలో తుదిశ్వాస విడిచారు.ఆయన మృతి పట్ల మండల పార్టీ అధ్యక్షుడు విజయ్ కుమార్ గౌడ్,కొండూరు నారాయణరెడ్డి,కృష్ణం రాజు యాదవ్,మాజీ జెడ్పిటి శివశంకర్, మాజీసర్పంచ్ తిప్పన్న, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు ఆయన మృతికి సంతాపం వ్యక్తం చేశారు.రామ్మూర్తి రాజు అంత్యక్రియలు ఆదివారం ఆయన స్వగ్రామంలో అంత్యక్రియలు నిర్వహించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

దళిత గిరిజన జేఏసీ సమావేశం విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-రామాపురం : సోమవారం వైయస్సార్ ప్రెస్‌క్లబ్ మారుతి నగర్ కడప నందు జరుగుతున్న గిరిజన జేఏసీ సమావేశాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర గిరిజన సమయకర్త మాజీ ఎంపీపీ నక్క నారాయణ అన్నారు. స్థానిక ఎంపీడీవో భవనంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దళిత గిరిజన బహుజన మైనార్టీలకు మన హక్కుల ఉల్లంఘనపై ఉద్యమించి ముందుకు సాగాలన్నారు. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు దళిత గిరిజన జేఏసీ గోపాలరావు హాజరవుతారన్నారు. జేఏసీ ఏర్పడి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ హక్కులపై చైతన్యపరిచి సంఘాల నాయకులను ఏకం చేసి అక్కుల పరిరక్షణ ఉద్యమించాలనిఅన్నారు. దళితుల సాగులో ఉన్న భూములకు టికెట్ పట్టాలు మంజూరు చేసి దళితుల అన్యక్రాంతమైనటువంటి భూములను దళితులకు అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు.

ఉపాధ్యాయులకు ముగిసిన శిక్షణ

విశాలాంధ్ర-కేవిపల్లి: మండలంలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలోని మొత్తం 112 మంది ఉపాధ్యా యులకు 3,4,5 తరగతుల బోధనకు సంభందించి రెండు విడతల్లో ప్రథమ్ ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమం మండలం లోని స్థానిక ఆదర్శ పాఠశాలలో శనివారం తో ముగిసింది. కోర్సు డైరెక్టరు గా వ్యవహరించిన మండల విద్యా శాఖాధికారి పి.రెడ్డి భాషా ముగింపు కార్యక్రమంలో మాట్లాడుతూ శిక్షణ పూర్తి చేసుకున్న ఉపాధ్యాయులు నవంబర్ నెల 1 వ తేదీ నుండి 90 రోజుల పాటు ప్రతిపాఠశాలలో 3,4,5 తరగతుల తెలుగు మరియు గణితం సబ్జెక్టుల్లో విద్యార్థులకు ఖచ్చితంగా అమలు చేయాలని కోరారు. ప్రాథమిక దశలో ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు చాలా ఉపయోగపడతాయని ,కావున ఈ శిక్షణా కార్యక్రమాల్ని చక్కగా వినియోగించుకోవాలని సూచించారు.రెండు విడతలలో రిసోర్స్ పర్సన్ లుగా బి.చంద్ర శేఖర్,ముని ప్రసాద్, ఎం.రాజు, సిఆర్పి కే.శంకర గార్లు సెషన్ల వారీపై శిక్షణా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ ముగింపు కార్యక్రమంలో నోడల్ హెడ్మాస్టర్ వై.వి రమణ,స్థానిక ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.రెడ్డి ప్రదీప్ ఉపాధ్యాయులు, సిఆర్పిలు, మండల కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రగతికి చిహ్నాం చిన్నారులు

విశాలాంధ్ర-పీలేరు: సమాజ అభివృద్ధికి,కుటుంభ వికాసానికి శ్రేయోభిలాషులు అంగన్వాడీ చిన్నారులు హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య అన్నారు.శనివారం పి.హెచ్.సి. తలుపుల ప్రధాన వైద్యాధికారి రమేష్ రెడ్డి ఆదేశాల మేరకు పీలేరు పట్టణంలోని ఆర్ టి సి నల్లగుట్ట అంగన్వాడీ కేంద్రంలో ఆరోగ్య బృందం సందర్శించి పిల్లల శ్రేయస్సు దృశ్య ఆరోగ్య పరీక్షలు,పలు సూచన, సలహాలు కొండయ్య ఇచ్చారు.పిల్లలు నేర్చుకునే పలు అంశాలు, ముందు రోజుల్లో ఆ చరించడానికి,వాటి ఫలాలు మంచిగా పొందడానికి మేలైన ఆరోగ్యం అవసరమని,మంచి అలవాట్లతో దారిచూపే వనరులు అంగన్వాడీ టీచర్లుదేని అన్నారు.మంచి అలవాట్లతో మనమంతా క్షేమమనే భావన పిల్లల్లో కల్పించాలని అంగన్వాడీ టీచర్స్ కు కొండయ్య సూచనలిచ్చారు.కార్యక్రమంలో ఏయన్‌యం రుక్మిణి, సిహెచ్ఓ అయేషా, అంగన్వాడీ టీచర్స్, అనిత, అఖిల, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

బెంగళూరుకు మరో ఆర్టీసి బస్సు సర్వీస్

విశాలాంధ్ర - బి.కొత్తకోట : బి.కొత్తకోట నుండి బెంగళూరుకు ఆర్టీసీ రెండవ బస్సు సర్వీసును ఆదివారం ప్రారంభించినట్లు మదనపల్లి ఒకటవ డిపో మేనేజర్ తెలిపారు. బి.కొత్తకోట నుండి బెంగళూరుకు నిత్యం ప్రయాణికుల రద్దీతో ఉండడంతో మరో ఆర్టీసీ బస్సు సర్వీసును ప్రారంభించామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ ప్రయాణికులు వ్యాపారులు బెంగళూరుకి రాకపోకలు ఎక్కువగా ఉండడంతో ఉన్న బస్సు సర్వీసులు సరిపోవడం లేదని మరో బస్సు సర్వీస్ నడపాలని స్థానిక ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లడంతో ఆయన వెంటనే స్పందించి బి.కొత్తకోట నుంచి బెంగళూరుకు మరో ఆర్టీసి బస్సు సర్వీస్ నడపాలని మాకు తెలపడంతో ప్రయాణికుల దృష్ట్యా స్థానిక ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఆదివారం ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆర్టీసీ బస్సు ప్రారంభిస్తామని తెలిపారు.అలాగే ఈ ఆర్టీసి బస్సు సర్వీస్ ఉదయం 6 గంటలకు బి.కొత్తకోట నుండి బెంగళూరుకు బయలుదేరుతుందని తెలిపారు.ఈ బస్సు సర్వీసును ప్రజలు వ్యాపారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

సిసి రోడ్డు నిర్మాణ పనులు పరిశీలన

విశాలాంధ్ర-గాలివీడు : మండలంలోని గోరాన్ చెరువు పంచాయతీ పరిధిలో ముసలిరెడ్డి గారిపల్లెలో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను శనివారం పీఆర్ డీ ఈ వెంకటరెడ్డి పరిశీలించారు. స్థానిక ప్రజలు వర్షపు నీటితో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న కారణంగా ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి ఆదేశాల మేరకు సిసి రోడ్ నిర్మాణం చేపట్టడం జరిగిందని స్థానిక సర్పంచ్ దీప్తి, వైకాపా నాయకులు అన్నారు. అనంతరం డీఈ వెంకట రెడ్డి మాట్లాడుతూ రోడ్డు నిర్మాణ పనులను పూర్తి నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేం

- టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.మురళీకృష్ణ

విశాలాంధ్ర - మదనపల్లె : పోలీసు అమరవీరులు చేసిన మహోన్నత త్యాగమే నేడు మన నిత్య ప్రశాంత జీవనానికి సోపానమని మదనపల్లి టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్. మురళీకృష్ణ తెలియ జేశారు. అన్నమ య్య జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు మదనపల్లి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ కె.రవి మనోహరా చారి ఆధ్వర్యంలో మదనపల్లి జ్ఞానాంబిక డిగ్రీ కళాశాలలో జరిగిన జూమ్ వీడియో కాన్ఫరెన్స్ లో ఆయన ప్రసంగించారు. విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమరవీరులకు నివాళులర్పిస్తూ వారి ఆత్మశాంతి కొరకు రెండు నిమిషాలు మౌనం పాటించారు.పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాలలో భాగంగ్గా మదనపల్లి జ్ఞానాంబిక డిగ్రీ కళాశాలలో కరస్పాండెంట్ గురు ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మదనపల్లి కి చెందిన విశ్రాంత మండల విద్యాశాఖ అధికారి రెడ్డప్ప మాట్లాడుతూ జీరోతో పిలిస్తే హీరోలా వస్తారు,డయల్ 100 గురించి తెలియజేశారు.మన పోలీసు అధికారుల సేవలను కొనియాడారు.జ్ఞానాంబిక డిగ్రీ కళాశాల అధ్యాపకులు శ్రీధర్ మాట్లాడుతూ రేయింబవళ్లు సమాజానికి కాపలా కాస్తూ ఒక బుల్లెట్ ప్రూఫ్ లా రక్షణ వ్యవస్థలా ఉన్న పోలీస్ యంత్రాంగాన్ని ఆయన కొని యాడారు. అనంతరం కళాశాల కరస్పాండెంట్ గురుప్రసాద్ మాట్లాడుతూ క్రమశిక్షణ బాధ్యత కలిగినటువంటి పోలీసు యంత్రాంగం సేవలు వెలకట్టలేమని పోలీసు యంత్రాంగం సేవలను బాధ్యతగా గుర్తించాలని ఆయన తెలియజేశారు.ఈ సదస్సులో పాల్గొన్న గురు ప్రసాద్ మరియు విశ్రాంత మండల విద్యాశాఖ అధికారి రెడ్డప, శ్రీధర్ అధ్యాపకులను సీఐని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మదనపల్లి టూ టౌన్ ఎస్.ఐ జి.చంద్రమోహన్ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

నల్లతిమ్మాయపల్లిలో ఆధార్ స్పెషల్ డ్రైవ్

విశాలాంధ్ర- నందలూరు: మండల పరిధిలోని నల్లతిమ్మాయపల్లి సచివాల యం నందు ఎంపీడీఓ ఆదేశాల మేరకు శనివారం ఆధార్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ గీతాల నరసింహారెడ్డి పాల్గొ న్నారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ శనివారం, సోమవారం రెండు రోజులు ఆధార్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం ఉంటుందని ప్రజల, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియచేశారు. ప్రతి ఒక్కరూ కేంద్ర ఆదేశాల మేరకు ఆధార్ కార్డును అప్డేట్ చేసుకోవాలని కోరారు. అంతే కాకుండా ఆధార్ నందు చిరునామా, ఫోటో మార్పు చేయడం, ఫోన్ నెంబర్ లింక్ చేయడం, వేలిముద్రలు అప్డేట్ చేయడం వంటివి కూడా చేసుకోవచ్చని, పంచాయితీ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భ్రమరాంబ, సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్ పాల్గొన్నారు.

పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి

- టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి మార్పురి రమేష్

విశాలాంధ్ర - మదనపల్లె : పట్టభద్రులంతా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి మార్పురి రమేష్ పేర్కొన్నారు.శనివారం మదనపల్లి నియోజకవర్గం టిడిపి ఇంచార్జి దొమ్మలపాటి రమేష్ ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ పట్టభద్రులు ఎన్నికల్లో భాగంగా ఆన్ లైన్ లో పట్టభద్రులు ఓటరు నమోదు ప్రక్రియను అమ్మచెరువుమిట్ట రింగ్ రోడ్డు నందు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగులు,యువత పరిస్థితి దయనీయంగా మారిందన్నారు.ఉద్యోగాలు లేక పట్టభద్రులంతా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. నిరుద్యోగులకు, యువత బంగారు భవిష్యత్తు తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని,కావున 2023లో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులంతా టిడిపి అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ నాయకులు సీతయ్య, రాజేష్,ఐటీడీపి నియోజక వర్గ ఛాంపియన్ కాశీ శ్రీరామ్ (వాల్మీకి), వేల్పుల వెంకటేష్,పసుపులేటి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనంలో నాణ్యత లేకపోతే చర్యలు తప్పవు

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : పాఠశాలల్లో పిల్లలకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకంలో వంటలు నాణ్యత లేకపోతే చర్యలు తప్పవని ఎండిఎం ఏడి నరసింహులు పేర్కొన్నారు. శనివారం లక్కిరెడ్డి పల్లె మధ్యాహ్న భోజన పథకం ఆయన పరిశీలించారు. సందర్భంగా ప్రభుత్వం అందిస్తున్న మెనూ ప్రకారం పిల్లలకు మంచి నాణ్యమైన భోజనాన్ని వడ్డించాలన్నారు. గుడ్డు, చిక్కిలు పిల్లలకు ఖచ్చితంగా అందించాలన్నారు. పాఠశాలల్లో వంట ఏజెన్సీలు సక్రమంగా మెనూ పాటించకపోయిన చర్యలు తప్పమన్నారు. మధ్యాహ్నం సమయంలో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మెనూ ప్రకారం వడ్డించారా లేదా అన్న విషయంపై ఖచ్చితంగా పరిశీలించాలన్నారు. ఆకుకూరలు, సాంబారు, పప్పు, కుర్మా, స్వీట్ పొంగల్ కచ్చితంగా పిల్లలకు అందించాలన్నారు. ఏ ఒక్కటి తక్కువ చేసిన ఏజెన్సీ పై ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ చక్రనాయక్, సీఎంఓ కరుణాకర్, సిబ్బంది సునీల్ కుమార్, హెచ్ఎం వెంకటేశ్వర్లు, పురుషోత్తమ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తైక్వాండోలో విజ్ డమ్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ఈనెల 16, 17 తారీకులలో బెంగళూరులో హెూరాహెూరీగా జరిగిన జాతీయస్థాయి తైక్వాండో పోటీలలో అత్యంత ప్రతిభను కనుభరిచి రెండో స్థానం సాధించి, రెండు వెండి పథకాలు సాధించారని విజడమ్ కరస్పాండెంట్ డాక్టర్ టి. ప్రదీప్ పేర్కొన్నారు. జాతీయ స్థాయిలో వెండి పథకాలు సాధించిన విద్యార్థులు పి. మాన్వి, జి.శ్యామ్ శ్రీమాన్‌లను కరస్పాండెంట్ డాక్టర్ టి. ప్రదీప్, అడ్మిన్ డైరెక్టర్ టి. మదన్ మోహన్, వ్యాయామ ఉపాధ్యాయులు ఎస్ షబ్బీర్, కె. శివకుమారి, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

పెట్రేగిపోతున్న మట్టి దందా

- దళారులుగా మారిన జేసిబి యజమానులు

- చోద్యం చూస్తున్న అధికారులు

విశాలాంధ్ర - సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండలంలో మట్టి మాఫియా పెట్రేగిపోతున్నారు.కొంతమంది జెసిబి యజమానులు దళారులుగా మారి మట్టి అక్రమ రవాణాకు ఓ రేటు ఫిక్స్ చేసి రెవెన్యూ శాఖలో కింది స్థాయి అధికారుల నుండి ముడుపులు అప్పజెపుతున్నట్లు జోరుగా విమర్శలు వస్తున్నాయి. ఇతర జిల్లాల నుండి వచ్చిన ఇటుక వ్యాపారస్తులను తమ ఆధీనంలో ఉంచుకోని మండల కేంద్రానికి సమీపంలోని గుట్టలను మాయం చేస్తున్నారు. సారవంతమైన మట్టిని బయట ప్రాంతాల నుండి వచ్చిన దళారులకు అక్రమంగా రవాణా చేస్తూ భారీగా వసూలు చేస్తున్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పేదవాడి సొంతింటి కల నెరవేర్చాలన్న లక్ష్యంతో జగనన్న కాలనీల పేరిట ఇంటి నిర్మాణాలను ప్రారంభించింది. అయితే జేసిబి యజమానులు కొంతమంది కొంతమంది,ట్రాక్టర్ యజమానులు బయట ప్రాంతాల నుండి వచ్చిన వ్యాపారస్తులతో కుమ్మక్కై మట్టిని బట్టీలకు విక్రయించడం వలన మట్టి కొరత మండల కేంద్రంలో తీవ్రంగా ఉంది. సుండుపల్లె మండలం లో సామాన్యుడికి రెండు ట్రాక్టర్లు మట్టి దొరకదు కానీ ఇటుక దళారులకు, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు వేల ట్రిప్పులు తోలుకునేందుకు అనుమతులు వస్తుండటం గమనార్హం. ఏది ఏమైనా సుండుపల్లె మండలంలో మట్టి బంగారంగా మారిందని స్పష్టంగా తెలుస్తోంది. అందుకు ప్రధాన కారణం కొంత మంది అధికారులు ముడుపులు తీసుకుంటే గానీ అనుమతులు ఇవ్వకపోవడం ప్రధాన కారణంగా మారింది. రెవెన్యూ శాఖలో కింది స్థాయి నుండి పై స్థాయి వరకు ఓ రేటు కేటాయించినట్టు జోరుగా విమర్శలు వస్తున్నాయి.ఎవరైనా అధికారులను ఈ విధంగా అక్రమ రవాణా జరుగుతోందని చెబితే మాకు ఎటువంటి సంబంధం లేదని మేము అనుమతులు ఇవ్వలేదని హడావిడిగా కిందిస్థాయి సిబ్బందిని పంపి నామమాత్రంగా ఆపే ప్రయత్నాలు చేసి జేబులు నింపుకుంటున్నారు. ఒక్క ట్రాక్టర్ ఇటుక రేటు 17వేల నుండి 20వేల రూపాయల వరకు విక్రయిస్తున్నారు. ఇంత రేటు ఎందుకు విక్రయిస్తున్నారని సామాన్యులు ఇటుక బట్టి యజమానులకు అడిగితే మాకు ఒక ట్రాక్టర్ మట్టి వెయ్యి రూపాయల నుండి 1500 రూపాయల వరకు రేటు ఫిక్స్ చేసి జెసిబి, ట్రాక్టర్ల యజమానులు తోలుతున్నారని అందుకే ఇటుక రేటు పెంచుతున్నామని దళారులు బహిర్గతంగా చెబుతున్నారు. ఇటుక బట్టీల వ్యాపారస్తులను రేట్ల విషయంలో ఏ రోజు మండల అధికారులు అడిగింది లేదని గృహ నిర్మాణదారులు వాపోతున్నారు. మండలంలో ఎక్కడ కూడా ఇసుక బట్టి వ్యాపారులు, రియల్ ఎస్టేట్ కోసం మట్టి తోలుతున్న వారిని నామమాత్రంగా అడ్డుకొని వారి వద్ద నుండి భారీగా భారీగా అనుమతుల పేరుట వసూలు చేస్తున్నారని విమర్శలు గుప్పుమంటున్నాయి.

తహశీల్దార్ వివరణ

బట్టీ రవాణా, అనుమతులపై సుండుపల్లె తాసిల్దార్ మహబూబ్ చాంద్‌ను వివరణ కోరగా ఎటువంటి అనుమతులు ఇవ్వలేదని ఆమె స్పష్టం చేసింది. రెవెన్యూ సిబ్బందిని పంపించి ఆపివేస్తామని అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

జీవో నెంబర్ 52ను రద్దు చేయాలి

గిరిజన నాయకులు జీవి రమణ

విశాలాంధ్ర-కెవిపల్లి: వాల్మీకి, బోయ,ఒరియా కులాలను గిరిజనుల జాబితాలో చేర్చ డాన్ని వ్యతిరేకిస్తూ గిరిజనుల సమావేశం శనివారం సాయంత్రం నాలుగు గంటలకు ఎల్లమ్మ తల్లి ఆలయం ప్రాంగణంలో నిర్వ హించారు. తదుపరి కార్యాచరణ కోసం మండలంలోని ముఖ్యమైన పలువురు గిరిజనులు సమావేశానికి హాజరయ్యారు .ఈ సందర్భంగా గిరిజన నాయకులు జీవి రమణ మాట్లాడుతూ 32 లక్షలు ఉన్న గిరిజనులలోకి ,నలభై లక్షలు ఉన్న వాల్మీకి, బోయ, ఒరియా కులాలను చేర్చడం గిరిజనుల అన్యాయం చేయడమేనని, ప్రభుత్వం వెంటనే జీవో నెంబర్ 52 ను ఆనంద కుమార్ ఏకసభ్య కమిటీని రద్దు చేసి గిరిజనులకు న్యాయం చేయాలని కోరారు.

నియోజకవర్గ పరిశీలకులుగా యోగేశ్వర్ రెడ్డి



విశాలాంధ్ర -రాజంపేట: రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్రంలో మరోసారి గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాలని వైసీపీ జాతీయ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలకు పరిశీలకులను నియమించే ప్రక్రియలో భాగంగా వైసీపీ సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు పాలగిరి చిరగారి యోగేశ్వర్ రెడ్డిని ఎస్సీ రిజర్వేషన్ అయిన రైల్వే కోడూరు నియోజకవర్గానికి పరిశీలకులుగా నియమిస్తూ వైసీపీ రాష్ట్ర సమన్వయకర్త, జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా యోగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రైల్వేకోడూరు నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. అన్ని వర్గాల ప్రజలను, కార్యకర్తలను కలుపుకొని రానున్న ఎన్నికల్లో మరోసారి విజయకేతనం ఎగురవేసేందుకు ప్రయత్నిస్తానని తెలియజేశారు. తనపై విశ్వాసంతో పరిశీలకులుగా నియమించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి, పార్టీ జాతీయ అధ్యక్షులు వై.యస్ జగన్మోహన్ రెడ్డికి, ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డికి, రాజంపేట, రైల్వే కోడూరు ఎమ్మెల్యేలు మేడా మల్లిఖార్జున రెడ్డి, కొరముట్ల శ్రీనివాసులు, జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డిలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

నేడు దళిత గిరిజన జేఏసీ సమావేశంను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-రామాపురం : సోమవారం వైయస్సార్ ప్రెస్‌క్లబ్ మారుతి నగర్ కడప నందు జరుగుతున్న గిరిజన జేఏసీ సమావేశాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర గిరిజన సమయకర్త మాజీ ఎంపీపీ నక్క నారాయణ అన్నారు. స్థానిక ఎంపీడీవో భవనంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దళిత గిరిజన బహుజన మైనార్టీ లకు మన హక్కుల ఉల్లంఘనపై ఉద్యమించి ముందుకు సాగాలన్నారు. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు దళిత గిరిజన జేఏసీ గోపాలరావు హాజరవుతారన్నారు. జేఏసీ ఏర్పడి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ హక్కులపై చైతన్యపరిచి సంఘాల నాయకులను ఏకం చేసి అక్కుల పరిరక్షణ ఉద్యమించాలనిఅన్నారు. ప్రస్తుత పాలన ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలపై జరుగుతున్న దాడుల లను దౌర్జన్యాలను ఆర్థిక అణచివేతలను అరాచకాలను నిర్భిద్దాం మని రద్దు చేసిన 27 దళితల సంక్షేమ పథకాలు పునరుద్దిస్తాంతెలిపారు. దళితుల వజ్రాయుధమైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులకు 41(ఏ) సిఆర్‌పిసి నోటీసులు ఇవ్వడం అట్రాసిటీ కేసుల్లో ముద్దాయిలను అరెస్ట్ చేయాలనిఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా ఫీజు రిపోర్ట్మెంట్స్ ఇవ్వాలని దళితుల సాగులో ఉన్న భూములకు టికెట్ పట్టాలు మంజూరు చేసి దళితుల అన్యక్రాంతమైనటువంటి భూములను దళితులకు అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు.

3న మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా విశ్వనాథరెడ్డి ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర - రామాపురం : లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నవంబర్ మూడవ తేదీన కర్ణపు విశ్వనాథరెడ్డి ప్రమాణ స్వీకారం చేయబడుతున్నట్లు మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ గడికోట జనార్ధన్ రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ విశ్వనాథ రెడ్డి మోహన్ రెడ్డి కుటుంబంతో అత్యంత సన్నిహితంగా ఉండేవాడని అన్నారు. పార్టీకి ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా మోహన్ రెడ్డి ఆశీస్సులతో శ్రీకాంత్ రెడ్డి సహకారంతో నేడు మార్కెట్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేయడం సంతోషదాయకం అన్నారు రైతు కుటుంబంలో పుట్టిన విశ్వనాథరెడ్డి రైతుల సమస్యలు పరిష్కారంలో కృషి చేస్తారని అన్నారు విశ్వనాథరెడ్డి పార్టీ పార్టీకి సేవ చేసి మరిన్ని పదవులు పదవులను అలంకరించాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ కర్ణపు విశ్వనాథ్ రెడ్డి జడ్పిటిసి మాసన వెంకటరమణ వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన విభాగం జనరల్ సెక్రెటరీ సూరం వెంకటసుబ్బారెడ్డి సర్పంచ్ అయోధ్య పురం నాగభూషణ్ రెడ్డి కసిరెడ్డిపల్లి ఉప సర్పంచ్ మామిళ్ళ శివయ్య భక్తవత్సల రెడ్డి తదితరులు ఉన్నారు.

ప్రతిభ ఉంటే ఏదైనా సాధించవచ్చు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : విద్యార్థిని విద్యార్థులలో ప్రతిభ ఉంటే ఏదైనా సాధించవచ్చని సిల్వర్ బెల్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ ఎంవి కుమార్ పెర్కొన్నారు. శనివారం తమ ఛాంబర్ వద్ద పాత్రికేయులు సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయిలో జరిగిన ఎస్జిఎఫ్ఐ క్రీడాపోటీలలో అండర్ 17 విభాగంలో సిల్వర్ బెల్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు శోడిశెట్టి పవిత్ర, షేక్ రబియా బాసరి బ్యాట్మంన్ (షెటిల్) పోటీలలో అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించి జిల్లా స్థాయికి ఎంపికయ్యారన్నారు. ప్రతిభకు పేదరికం అడ్డంకి కాదన్నారు.ఏదైన సాధించాలనే దృఢ సంకల్పం ఉంటే తప్పకుండా విజయం సాధిస్తారన్నారు. దేశకీర్తి ప్రతిష్టలను పెంచడంలో క్రీడలలో మంచి ప్రతిభ కనుబరిచే క్రీడాకారులు కీలక పాత్ర పోషిస్తున్నారున్నారు. జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థినిలను కరస్పాండెంట్ ఎంవి కుమార్, హెచ్ఎం లక్కాకుల రాహుల్, వ్యాయామ ఉపాధ్యాయులు దిలీప్ కుమార్ తదితరులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజా సమస్యలపై అధికారులు స్పందించాలి

- వాల్మీకిపురం మండల సర్వసభ్య సమావేశంలో వైస్ ఎంపీపీ

విశాలాంధ్ర - వాల్మీకి పురం : ప్రజా సమస్య లపై అధికారులు స్పందించి వాటి పరిష్కా రానికి చర్యలు చేపట్టా లని వైస్ ఎంపీపీ డాక్టర్ వెంకట రమణ కోరారు. శనివారం జరిగిన వాల్మీకిపురం మండల సర్వసభ్య సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు అధికారుల దృష్టికి తెచ్చే సమస్యలకు ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలన్నారు. వర్షాకాలం దృష్ట్యా గ్రామాల్లో పారిశుధ్యాన్ని మెరుగుపరిచేందుకు పంచాయతీల సిబ్బంది ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ఎంపీటీసీలు మాట్లాడుతూ వాల్మీకిపురం నుంచి జిల్లా కేంద్రమైన రాయచోటికి, హైదరాబాదుకు ఆర్టీసీ బస్సులు నడపాలని కోరారు.ఎంపీడీవో షబ్బీర్ అహ్మద్ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను ప్రథమ ప్రాధాన్యతతో పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ కిరణ్ కుమార్ , ఎంపీడీవో షబ్బీర్ అహ్మద్ , తహసిల్దారు ఫిరోజ్ ఖాన్, వ్యవసాయ అధికారిని హేమలత , ఏఈలు కమలాకర్ రెడ్డి, సుబ్బారెడ్డి, జాకీర్ హుస్సేన్ , సర్పంచులు గంగులమ్మ, ముని భాస్కర్ , శ్రీకాంత్ రెడ్డి, రాజగోపాల్, చిట్టెమ్మ , ఎంపీటీసీలు రాజేష్, శ్రీనివాసులు శెట్టి పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో అన్ని దౌర్జన్యాలు..అరాచకాలే

- ఏపీసీసీ ఉపాధ్యక్షులు ఎం.షాజహాన్ బాషా

విశాలాంధ్ర - మదనపల్లె : వైసీపీ పాలనలో అన్ని దౌర్జన్యాలు, అరాచకాలేనని ఏపీసీసీ ఉపాధ్య క్షులు ఎం. షాజహాన్ బాషా ఆరోపిం చారు. శనివారం మదన పల్లి పట్టణంలోని బెంగళూ రు బస్టాండులోని కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన కాంగ్రెస్ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా షాజహాన్ బాషా మాట్లాడుతూ వైసీపీ అధికారం చేపట్టి మూడున్నర సంవత్సరాలు పూర్తయ్యాయని,అయితే అభివృద్ధి మాత్రం శూన్యమన్నారు. వైసీపీ నాయకులకు ఏది సరి పోవడంలేదని, ప్రస్తుతం వక్ఫ్ ఆస్తులు, భూములపై వారి కన్ను పడిందన్నారు.తాము అధికారంలో ఉన్నప్పు డు మదనపల్లె వక్ఫ్ బోర్డుకు 20 కోట్లు అభివృద్ధి చేశామని,వైకాపా ప్రభుత్వం ఒక్క రూపాయి అయినా అభివృద్ధి చేశారని ప్రశ్నించారు.మసీదు భూము లు, దేవాదాయ భూములు, క్రిస్టియన్ ఆస్తుల జోలికి వస్తే సహించేది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. చేతనైతే అభివృద్ధి చేయాలి గానీ, ఇలా అందినకాడికి దోచేస్తూ పోవడం సమంజసం కాదని హితవు పలికారు. పాలన చేత కాకపోతే తాము నేర్పిస్తామని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఏపీసీసీ మెంబర్ షంషీర్,కాంగ్రెస్ ఓబీసీ స్టేట్ జాయింట్ కో-ఆర్డినేటర్స్ నాగూర్ వల్లి, వేమయ్య, డిసిసి ప్రెసిడెంట్ జి గిరీష్ కుమార్, పట్టణ అధ్యక్షులు ఎస్.రెడ్డీసాహెబ్,డిస్ట్రిక్ట్ కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ ఇంతియాజ్, నజీర్ బాషా,ఎస్.సి.సెల్ ప్రసిడెంట్ రాజేష్, మదనపల్లి మహిళా అధ్యక్షురాలు రెడ్డిబీ, జబివుల్లా కార్యకర్తలు పాల్గొన్నారు.

కోర్టు తీర్పు వచ్చిన తరువాతే నియామకాలు జరపాలి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : అంగన్ వాడి సూపర్వైజర్స్ నియమిస్తున్నామని ప్రభుత్వం ప్రకటన చేయడం తగదని మెరిట్ సూపర్ వైజర్లు రమణమ్మ, సురేఖ రాణి, శంకరమ్మ, సునీతమ్మ, సుశీల, సుజాత తదితరులు పేర్కొన్నారు. శనివారం ఐసిడిఎస్ ప్రధాన కార్యాలయంలో సిడిపిఓ రాజేశ్వరికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాత్కాలిక సూపర్ వైజర్ల నియామకాన్ని వ్యతిరేకించారు. కోర్టు జడ్జిమెంట్ వచ్చిన తర్వాత ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడి సూపర్ వైజర్లు రాత పరీక్షలో అక్రమాలు జరిగాయని అనేక మంది కోర్టుకు వెళ్లడం జరిగిందన్నారు. నియామాకాలు జరిపితే రాతపరీక్ష లో మెరిట్ వచ్చిన వారికి తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. దయ చేసి నియామకాలను వాయిదా వేయాలని కోరారు.

పౌరహక్కులపై ఎసీ, ఎస్టీలలో అవగాహన పెరగాలి: డిటి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : భారత రాజ్యాంగం కల్పించిన హక్కులపై ఎస్సీ ఎస్టీలలో అవగాహన పెరగాలని డిప్యూటీ తాసిల్దారు డి అమరేశ్వరి పేర్కొన్నారు. పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా శనివారం కె.బుడుగుంటపల్లి గ్రామపంచాయితీ పరిధిలోని కన్నెగుంట ఎస్టీ కాలనీలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ లకు అన్యాయం జరిగితే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. సిఐ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీలకు అన్యాయం జరిగితే పోలీసు అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. కులవివక్షత ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జెడ్పీటిసి రత్నమ్మ మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులపై ఎస్సీ ఎస్టీలలో చైతన్యం రావాలన్నారు. హక్కులపైన చాలా మందికి అవగాహన లేక నష్టపోతున్నారన్నారు. ఎస్ఐ మోహన్ కుమార్ గౌడ్, ఆర్ఐ మానస, స్థానిక గిరిజనులు తదితరులు అవగాహన సదస్సులో పాల్గొన్నారు.

సౌత్ జోన్ రాకెట్ బాల్ ఛాంపియన్ నల్లపురెడ్డి హేమాద్రి రెడ్డికి ఘన సన్మానం

విశాలాంధ్ర-పీలేరు: స్థానిక పట్టణంలోని అగ్నిమాపక దళ కేంద్రంలో లీడింగ్ ఫైర్ మ్యాన్ గా పని చేస్తున్న హేమాద్రి రెడ్డికి అగ్నిమాపక దళ సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం జరిగింది. ఇటీవల కర్ణాటక రాష్ట్రం, సందూర్ తాలూకా, నందిహళ్లి శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ లో జరిగిన సౌత్ జోన్ రాకెట్ బాల్ ఛాంపియన్ షిప్-2022-23 పోటీలలో ఆంధ్ర ప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, పాండిచ్చేరి రాష్ట్రాల జట్లు పాల్గొనగా ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో విజేతగా నిలిచింది. ఆంధ్రప్రదేశ్ జట్టు తరపున పీలేరు అగ్నిమాపక దళ కేంద్రంలో లీడింగ్ ఫైర్ మ్యాన్ గా పనిచేస్తున్న నల్లపరెడ్డి హేమాద్రి రెడ్డి ఆంధ్రప్రదేశ్ జట్టు తరపున ఆడి జట్టు విజయంలో కీలకపాత్ర వహించాడు.ఈ సందర్భంగా శనివారం పీలేరు అగ్నిమాపక దళ కేంద్రంలో ఏర్పాటుచేసి అభినందన సభలో సిబ్బంది ఆధ్వర్యంలో నల్లపు రెడ్డి హేమాద్రి రెడ్డి కి దృశ్యాలువా కప్పి, పూలమాల అలంకరించి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా స్టేషన్ ఫైర్ ఆఫీసర్ డి.సుబ్బరాజు, అసిస్టెంట్ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ బి.శ్యాం ప్రకాష్ మాట్లాడుతూ హేమాద్రి రెడ్డి తను చేస్తున్న తోకం లీడింగ్ ఫైర్ మ్యాన్ కానీ క్రీడల్లో ఆయన ఫైర్ అని కొనియాడారు. తన విధి నిర్వహణలో తన అమూల్యమైన సేవలు అందించడమే కాకుండా తన క్రీడలో నైపుణ్యం ప్రదర్శించి సౌత్ జోన్ రాకెట్ బాల్ ఛాంపియన్ షిఫ్ లో తన అత్యద్భుత ఆటను ప్రదర్శించి ఆంధ్రప్రదేశ్ ను విజేతగా నిలిపినందుకు అభినందించారు.సన్మాన గ్రహీత నల్లపురెడ్డి హేమాద్రి రెడ్డి మాట్లాడుతూ తనను సన్మానం చేసిన అగ్నిమాపకతల సిబ్బందికి, బాల్ బ్యాడ్మింటన్, రాకెట్ బాల్ క్రీడలలో తాను జాతీయస్థాయిలో రాణించినందుకు ప్రోత్సహించిన వ్యాయామ ఉపాధ్యాయులు రుక్మాంగధ రెడ్డి, సీనియర్ క్రీడాకారులు అవినాష్ రెడ్డి, రాజేష్, ఫయాజ్, బాబ్జాన్, మస్తాన్ లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో లీడింగ్ ఫైర్ మాన్ కె.నాగిరెడ్డి, ఫైర్ మ్యాన్ లు ఏ.రెడ్డి శేఖర్, ఎస్.బాబ్జి, ఎం.వెంకటేష్, టి.చైతన్యకుమార్ యాదవ్, డి.మహబూబ్ బాషా, డ్రైవర్లు జి.కృష్ణమూర్తి, కే.శ్రీనివాసు లు, హెూమ్ గార్డ్ లు ఎస్.రాజేష్, టి.షఫీ,జే.ప్రదీప్, సి.కిషోర్ పాల్గొన్నారు.

ఆర్‌బికేలలో రైతుల ఈపంట జాబితా వివరాలు చూసుకోవాలి

విశాలాంధ్ర-పీలేరు: రైతుల ఈ పంట వివరాలు రైతు భరోసా కేంద్రాలలో సామాజిక తనిఖీ కోసం ఈ జాబితాను వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయంలో ప్రదర్శించిన పీలేరు వ్యవసాయ శాఖ అధికారి రమాదేవి తెలిపారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ రైతులు తమ ఈ పంట వివరాలను చూసుకొని ఏదైనా వ్యత్యాసాలు ఉంటే ఈ నెల 31 లోపు గ్రీవెన్స్ రూపంలో ఇవ్వాలని తదుపరి ప్రక్రియ ఆర్బికే ఇన్చార్జ్ రైతుల గ్రీవెన్స్ లను సరిచేస్తూ అప్లోడ్ చేస్తామని తెలిపారు. ఆర్.బి.కెలలో నానో యూరియా కూడా అందుబాటులో ఉంటుం దని తెలిపారు.

టీడీపీతోనే రాష్ట్ర అభివృద్ధి

- టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి వలిగట్ల వెంకటరమణ

విశాలాంధ్ర - వాల్మీకిపురం : టీడీపీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి వలిగట్ల వెంకట రమణ, మండల పార్టీ అధ్యక్షుడు మల్లి కార్జున రెడ్డి అన్నారు. మండలంలోని చింత పర్తి లో శనివారం టీడీపీ నాయకులు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ను గెలిపించాలని, పట్టపద్రులైన వారందరూ ఓట్లు నమోదు చేసుకోవాలని కోరారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిని గెలిపించడం ద్వారా వైసీపీ ప్రజా వ్యతిరేక పాలనకు చరమగీతం పాడాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకు లు ఎం. వెంకటరమణ, శేషాద్రి రెడ్డి, కె.చంద్రమౌళి, ఆరమడక సూరి, రాజారెడ్డి పాల్గొన్నారు.

బీసీలపై ముఖ్యమంత్రి జగన్‌ది కపట ప్రేమ

- జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్ విమర్శ

విశాలాంధ్ర - కురబలకోట : బీసీలపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కపట ప్రేమ చూపిస్తున్నారని రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్ ఆరోపించారు.ఈ సందర్భంగా శనివారం అంగళ్లులోని తన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పల్నాడు జిల్లా వినుకొండ నియోజకవర్గం టీడీపీ బీసీ సెల్ అధ్యక్షులు బత్తుల గోవిందరాజులు యాదవ్ ను అధికార పార్టీ నేతలు సూచనల మేరకు ఒంటి మీద దుస్తులు కూడా లేకుండా అత్యంత దారుణంగా ఈడ్చుకెళ్లిన సంఘటన అత్యంత దురదృష్టకరమన్నారు.అడ్డువచ్చిన మహిళలను సైతం అరెస్ట్ చేసి పోలీస్ స్టేషనుకి తరలించడం దారుణమని,ఇలాంటి దౌర్జన్య చర్యలకు పాల్పడుతున్న ఈ వైఎస్ఆర్సీపీ ప్రభుత్వానికి రాబోవు రోజుల్లో బీసీలు తగిన రీతిలో బుద్ధిచెప్పడం ఖాయమని హెచ్చరించారు.తమది బీసీల పార్టీ అని చెప్పుకుంటున్న వైకాపా నాయకులు బీసీలపై దాడులు, దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.మూడున్నరేళ్ల వైసీపీ పాలనలో బీసీలకు ఒరిగిందేమీ లేదన్నారు.ఇప్పటికైనా బీసీలను గౌరవించడం ముఖ్యమంత్రి జగన్ తెలుసుకో వాలన్నారు. వచ్చే ఎన్నికల్లో బీసీలంతా ఏకమై వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలని పిలుపు నిచ్చారు.